# ప్రజాశక్తి

శుక్రవారం 6 అక్టోబర్ 2023 | 8 పేజీలు



ఎన్‌టిఆర్



కృష్ణా


ఉపాధ్యాయులను సన్మానిస్తున్న కలెక్టర్ ఎస్.డిల్లీరావు, ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు తదితరులు



## సమాజానికి మంచి పౌరులను అందించాలి

**కెవిఆర్, జయలక్ష్మి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ప్రతిభా పురస్కారాల ప్రదానంలో ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు**

**ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ (విజయవాడ) :** ఉపాధ్యాయ రంగంలో సేవలందిస్తున్న ప్రతి ఒక్కరు విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దాలని ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. గుంటూరు ప్రధాన కార్యాలయంగా నిర్వహిస్తున్న కెవిఆర్, జయలక్ష్మి ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో గురువారం విజయవాడ మాకినేని బసవపున్నయ్య విజ్ఞాన కేంద్రంలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా ఏర్పాటుచేసిన ప్రతిభా పురస్కారాల మహోత్సవంలో కలెక్టర్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని అభివృద్ధి చేసేందుకు పెద్దఎత్తును నిధులు ఖర్చు చేస్తోందన్నారు. ప్రధానంగా పాఠశాలలో మౌలిక వసతుల కల్పనకు నాడు నేడు పేరుతో పలు అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేసిందన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు మనసుపెట్టి విద్యా బోధన చేయడంతోపాటు విద్యార్థుల్లో సమాజం పట్ల బాధ్యత ఉండేలా తీర్చిదిద్దటంలో ముఖ్య భూమిక పోషించాలన్నారు. ఎంతో ఉన్నత చదువులను అభ్యసించి సమాజానికి చెడు చేసే విద్యార్థి కంటే చదువు లేనప్పటికీ వ్యవసాయం చేస్తూ ఎంతోమందికి ఆహార భద్రత కల్పిస్తున్న రైతే గొప్పవాడన్నారు. ట్రస్ట్ అధ్యక్షులు, పిడిఎఫ్ ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ 2008 నుంచి నిర్వహిస్తున్న (మిగతా 6లో)

### 7 నుంచి 14 వరకు 'సెంట్రల్'లో

## సిపిఎం ప్రజాపోరు పాదయాత్ర

- ప్రారంభ సభకు హాజరుకానున్న రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

**ప్రజాశక్తి - విజయవాడ :** ఈనెల 7 నుండి 14వ తేదీ వరకు విజయవాడ సెంట్రల్ నియోజవర్గ పరిధిలో సిపిఎం 'ప్రజాపోరు' పాదయాత్ర జరుగుతుందని ఆపార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ తెలిపారు. గవర్నర్‌పేటలోని శ్రీశ్రీ భవన్‌లో గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ 7న ఉదయం 9 గంటలకు సింగ్‌నగర్ 58వ డివిజన్ డాబాకొట్లు సెంటర్‌లో పాదయాత్ర ప్రారంభ సభ జరుగుతుందని, ఈ సభలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు పాల్గొంటారని వివరించారు. సాయంత్రం 4 గంటల నుంచి 60వ డివిజన్ శాంతినగర్‌లో పాదయాత్ర జరుగుతుందన్నారు. 8వ తేదీన 62, 63 డివిజన్లు, 9వ తేదీన 59 డివిజన్ సింగ్‌నగర్, 10వ తేదీన 29వ డివిజన్ మధురానగర్, సాయంత్రం 1వ డివిజన్ గుణదల కట్టలు ప్రాంతాల్లో పాదయాత్ర సాగుతుందని తెలిపారు. 11వ తేదీ ఉదయం వాంబేకాలనీ, సాయంత్రం 64వ డివిజన్, 12వ తేదీ ఉదయం 30వ డివిజన్ బుడమేరు కట్ట, దేవినగర్, సాయంత్రం 57వ డివిజన్ ఆర్‌ఆర్‌పేట, 13వ తేదీ ఉదయం 27, 28 డివిజన్లు, సాయంత్రం 31, 33, 36 డివిజన్లు, 14 తేదీ ఉదయం 24, 23, 25 డివిజన్లలో పాదయాత్ర జరుగుతుందని కాశీనాథ్ తెలిపారు. ఈ పాదయాత్ర ప్రతి రోజూ ఉదయం 8 నుంచి 11 గంటల వరకు, అలాగే సాయంత్రం 4 నుంచి 8.30 గంటల వరకు కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. ఈ పాదయాత్రలో నియోజకవర్గంలో నెలకొన్న ప్రజాసమస్యలను నేతలు తెలుసుకుంటారని తెలిపారు. పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు, అభిమానులు, ప్రజాతంత్ర, లౌకిక వాదులు, అన్ని వర్గాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని  కోరారు. మీడియా సమావేశంలో సిపిఎం సెంట్రల్ సిటీ కమిటీ కార్యదర్శి భూపతి రమణారావు పాల్గొన్నారు.



మీడియాతో మాట్లాడుతున్న దోనేపూడి కాశీనాథ్, చిత్రంలో బి.రమణారావు

# విష జ్వరాలతో బెంబేలు

- మలేరియా విస్తరణ కేంద్రంగా జక్కంపూడి కాలనీ
- వెలగలేరు, కొండపల్లిలో ఎక్కువ బాధితులు
- ఎన్టీఆర్ జిల్లాలో 80 మలేరియా, 49 డెంగ్యూ కేసులు



**ప్రజాశక్తి - విజయవాడ ప్రతినిధి**

వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులతో పాటు విష జ్వరాలు వణుకు పుట్టిస్తున్నాయి. ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తుండటంతో ఆందోళనలకు గురవుతున్నారు. చిన్నారుల నుంచి పెద్ద వారు వరకు వీటి బారిన పడుతుండటంతో ఆసుపత్రులు కిటకిటలాడుతున్నాయి. చికత్సల కోసం వచ్చే వారిలో అధిక శాతం వైరల్ ఇన్ఫెక్షన్‌లతో బాధపడుతున్న వారు ఉంటున్నట్లు వైద్యులు చెబుతున్నారు. వాతావరణంలో మార్పుల కారణంగా వైరల్ ఇన్ఫెక్షన్‌లు వైరల్ జ్వరాలుగా మారుతున్నాయి. కండరాల నొప్పులు, కీళ్ల నొప్పులు, తలనొప్పి, అలసట, వికారం, గొంతు మంట, జలుబు, ముక్కులు కారడం, అధిక టెంపరేచర్, ముఖంలో వాపు, చలి, కళ్లు ఎరుపెక్కడం, చర్మ దుద్దర్లు వంటి లక్షణాలతో ఆసుపత్రులకు వెళుతున్నారు.

| నెల | మలేరియా | డెంగ్యూ |
|---|---|---|
| జనవరి | 10 | 5 |
| ఫిబ్రవరి | 14 | 6 |
| మార్చి | 15 | 2 |
| ఏప్రిల్ | 8 | 4 |
| మే | 9 | 1 |
| జూన్ | 5 | 1 |
| జూలై | 2 | 0 |
| ఆగస్టు | 8 | 15 |
| సెప్టెంబరు | 7 | 13 |

ఎన్టీఆర్ జిల్లాలో జనవరి నుంచి అక్టోబరు 5వరకు 80 మలేరియా, 49 డెంగీ కేసులు నమోదయ్యాయి. అర్బన్ ప్రాంతాల్లో 15 మలేరియా కేసులు నమోదు కాగా రూరల్ ఏరియాల్లో 3 నమోదయ్యాయి. అయితే అధికంగా జక్కంపూడి కాలనీ, కొండపల్లి ప్రాంతాలలో వెలుగులోకి వచ్చాయి. జక్కంపూడి కాలనీ పరిధిలోని వెలగలేరు పరిసర ప్రాంతాల్లో అత్యధికంగా 45 మంది మలేరియా బారిన పడ్డారు. కొండపల్లి ఏరియాలో దాదాపు 12 కేసులు తెరపైకి వచ్చాయి. వెలగలేరు చుట్టుపక్కల ప్రాంతాల్లో జనవరి మాసంలో 6, ఫిబ్రవరిలో 9, మార్చిలో 11, ఏప్రిల్‌లో 6, మేలో 4, జూన్‌లో 2, ఆగస్టులో 5, సెప్టెంబరులో 2 చొప్పున కేసులు నమోదయ్యాయి. ఇక కొండపల్లి పరిధిలో 3కేసులు జనవరిలోను, ఫిబ్రవరిలో 4, మార్చిలో 3, మేలో 2 చొప్పున కేసులు వెలుగులోకి వచ్చాయి. అయితే సెప్టెంబరు ఆఖరు వారం నుంచి ఇవి తగ్గు ముఖం పట్టాయి. సెప్టెంబరు 25 నుంచి అక్టోబరు 5 వరకు పట్టణ ప్రాంతాల్లో 1కేసు నమోదు కాగా, గ్రామీణ ప్రాంతాల్లో ఒకటి కూడా ట్రేస్ కాలేదు. వెలగలేరు ప్రాంతంలో కొండపల్లిలో జీరో కేసులు నమోదయ్యాయి.

### కట్టడికి చర్యలు తీసుకుంటున్నాం

**ఎం.సుహాసిని, వైద్య ఆరోగ్య శాఖ అధికారి, ఎన్టీఆర్ జిల్లా**

మలేరియా, డెంగ్యూ కట్టడికి చర్యలు తీసుకుంటున్నాం. ఫీవర్ సర్వే, ఫ్రైడే డ్రైడే వంటి పలు కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. వైరల్, విషజ్వరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలి. ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి. ఇన్ఫెక్షన్ వచ్చిందని అనుమానం ఉంటే వెంటనే వైద్యులను సంప్రదించాలి. ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్తే ఇంకా మంచిది. అనుభవం ఉన్న వైద్యులు అందుబాటులో ఉన్నారు. చికిత్సలతోపాటు మందులు ఉచితంగా ఇస్తారు.

### 49 డెంగ్యూ కేసులు

జిల్లా వ్యాప్తంగా 49 డెంగ్యూ కేసులు నమోదు కాగా వీటిల్లో అర్బన్ ఏరియాల్లో 22, రూరల్ ప్రాంతాల్లో 25 కేసులు నమోదయ్యాయి. రెండు ప్రాంతాల్లో కలిపి ఆగస్టులో 15 మంది, సెప్టెంబరులో 13 మంది డెంగీ బారిన పడ్డారు. గతంలో జక్కంపూడి కాలనీ డెంగ్యూ జ్వరాలకు కూడా అడ్డాగా ఉండేది. అయితే ఈ ఏడాదిలో ఇప్పటి వరకు ఈ ప్రాంతంలో ఒక కేసు కూడా ట్రేస్ కాలేదని అధికారులు చెబుతున్నారు. 2023 ప్రారంభం నుంచి గత నెల వరకు డెండీ కేసులు వెలుగులోకి వచ్చాయి. ఈ నేపథ్యంలో వీటి కట్టడికి చర్యలు చేపట్టారు. దీంతో సెప్టెంబరు 25 నుంచి అక్టోబరు 5వ తేదీ వరకు జీరో కేసులు నమోదైనట్లు అధికారులు చెబుతున్నారు. ఆగస్టు నుంచి నవంబరు, డిసెంబరు వరకు సీజనల్ వ్యాధులు విజృంభించే అవకాశం ఉంటుంది.

## బుద్దా వెంకన్నను అరెస్టు చేయెుద్దు


- 41ఎ నోటీసులు ఇచ్చి విచారించండి
- హైకోర్టు ఆదేశాలు

**ప్రజాశక్తి-వన్‌టౌన్**

టిడిపి నాయకులు, మాజీ ఎంఎల్‌సి బుద్దా వెంకన్నకు హైకోర్టులో ఊరట లభించింది. ఇటీవల టిడిపి జాతీయ నాయకులు నారా లోకేష్ ఉమ్మడి కృష్ణాజిల్లాలో చేపట్టిన పాదయాత్ర సందర్భంగా గన్నవరంలో జరిగిన బహిరంగ సభలో వైసిపి ఎంఎల్‌ఎలు వల్లభనేని వంశీ, కొడాలి నానిలపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఫిర్యాదు అందడంతో ఆత్కూర్ పోలీసులు కేసు నమోదు చేసి అరెస్టు చేసేందుకు సిద్ధమయ్యారు. దీంతో బుద్ధా వెంకన్న హైకోర్టును ఆశ్రయించారు. దీంతో హైకోర్టు సిఆర్‌పిసిలోని 41 ఎ ప్రకారం నోటీస్‌లు ఇచ్చి విచారించాలని ఆదేశాలు జారీ చేసింది.

## నారా లోకేష్‌కు ఘనస్వాగతం


**ప్రజాశక్తి - గన్నవరం :** టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్‌కు గురువారం రాత్రి గన్నవరం విమానాశ్రయంలో టిడిపి శ్రేణులు పెద్దఎత్తున స్వాగతం పలికాయి. ఢిల్లీ నుంచి విమానంలో ఆయన గన్నవరం విమానాశ్రయానికి చేరుకున్నారు. టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు కొల్లు రవీంద్ర, బోండా ఉమామహేశ్వరరావు, మాజీ ఎంఎల్‌ఏ బోడె ప్రసాద్, టిడిపి గన్నవరం ఇన్చార్జి యార్లగడ్డ వెంకట్రావు తదితరులు లోకేష్‌కు స్వాగతం పలికారు. అనంతరం కారులో గుంటూరు జిల్లా ఉండవల్లిలోని తన నివాసానికి ఆయన వెళ్లారు. చంద్రబాబు అరెస్టు అనంతరం ఢిల్లీ వెళ్లిన ఆయన సుదీర్ఘకాలం తర్వాత రాష్ట్రానికి వచ్చారు.



విమానాశ్రయంలో నారా లోకేష్‌కు ఘన స్వాగతం పలుకుతున్న టిడిపి నేతలు

# అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** మండలంలోని గండ్రాయి గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల(మెయిన్)లో గురువారం అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలోని ఉపాధ్యాయ సిబ్బంది అందరూ కలిసి పాఠశాల ప్రధానోపాధ్యాయులు నేలవల్లి రమేష్ బాబు ని ఘనంగా సత్కరించారు. గత 27 సంవత్సరాలుగా ఎంతోమంది విద్యార్థినీ, విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పించి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడానికి విశేషంగా కషి చేస్తూ పాఠశాలకు మరియు విద్యార్థులకు అవసరమైన మౌళిక సదుపాయాల కొరకు సమాజం నుండి విరాళాలు సేకరిస్తూ మరియు అత్యవసర పరిస్థితులలో ఇప్పటికే 80 సార్లకు పైగా రక్తదానం చేసి ఎంతో మందికి సహాయం చేసిన రమేష్‌బాబును అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వి.వి.సుబ్బారావు, యం.దేవదానం, జి ముక్తేశ్వరరావు, కె.కృష్ణంరాజు, బి పద్మావతమ్మ, టి రమాదేవి, ఆర్.జ్యోతికుమారి పాల్గొన్నారు. **తిరువూరు:** అన్ని వృత్తులలో ఉపాధ్యాయ వత్తి అత్యంత గొప్ప దని గానుగపాడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ ఎం జి.ఆదిలక్ష్మిఅన్నారు. ప్రపంచ ఉపాధ్యాయ దినో త్సవం సందర్భంగా గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈసందర్భంగా పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులు వి.సాయిరాం, ఎస్.వి.బి.రాజేంద్రప్రసాద్ లను విద్యార్థులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎం.రాంప్రదీప్, ఎస్.రామారావు, ఎం.సాంబశివరావు, ఏ.వెంకటేశ్వర్లు, బి.రాము తదితరులు పాల్గొన్నారు.


జగ్గయ్యపేటలో...


తిరువూరులో...


రమాదేవికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్

## రమాదేవికి పలువురు నివాళి

**ప్రజాశక్తి-కంచికచర్ల:** కంచికచర్లకు చెందిన వైసిపి నాయకులు కాలవ నాగేశ్వరరావు సతీమణి కాలవ రమాదేవి సంస్మరణ కార్యక్రమం గురువారం కంచికచర్లలో ఘనంగా నిర్వహించారు. స్థానిక జుజ్జూరు రోడ్డులోని బాలాజీ అపార్ట్మెంట్‌లో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను, నందిగామ, మైలవరం ఎమ్మెల్యేలు డాక్టర్ మొండితోక జగన్మోహన్‌రావు, వసంత కృష్ణప్రసాద్, ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్, మాజీ ఎమ్మెల్యేలు దేవినేని ఉమామహేశ్వరరావు, వసంత నాగేశ్వరరావు, తంగిరాల సౌమ్య, యలమంచిలి రవి, కెడిసిసి బ్యాంకు మాజీ ఛైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, వైసిపి నాయకులు దేవినేని అవినాష్, జడ్పీటీసీ గాదెల బాబు, నందిగామ ఏఎంసీ ఛైర్మన్ మస్తాన్, నాయకులు మంగుళూరు కొండారెడ్డి, బొమ్మిశెట్టి భాస్కరరావు, పాలేటి సతీష్, కోవెలమూడి వెంకటనారాయణ తదితరులు కాలవ రమాదేవి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాలవ రమాదేవి కుటుంబసభ్యులు నాగేశ్వరరావు, గౌతమ్ వీరశంకర్ తదితరులను పరామర్శించారు.

# బండారు వ్యాఖ్యలపై వైసిపి నిరసన



**ప్రజాశక్తి-విజయవాడ:** టిడిపి నేత బండారు సత్యనారాయణ వ్యాఖ్యలు ఆక్షేపణీయమని రాష్ట్ర ప్లానింగ్ బోర్డు ఉపాధ్యక్షులు, సెంట్రల్ ఎమ్మెల్యే మల్లాది విష్ణు అన్నారు. మంత్రి ఆర్.కె.రోజా గారిపై బండారు వ్యాఖ్యలను ఖండిస్తూ.. ఆంధ్రప్రభ కాలనీలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద గురువారం నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అజిత్ సింగ్ నగర్లోని అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీగా తరలివెళ్లారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, వైఎస్సార్ సీపీ కార్పొరేటర్లతో పాటు మహిళలు, పార్టీ శ్రేణులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. "డౌన్ డౌన్ టీడీపీ", "డౌన్ డౌన్ బండారు" నినాదాలతో ఆ ప్రాంతమంతా దద్దరిల్లింది. ఈ సందర్భంగా మల్లాది విష్ణు మాట్లాడుతూ.. సభ్య సమాజం తలదించుకునేలా తెలుగుదేశం నాయకులు సంస్కారహీనమైన భాషను మాట్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కేబినెట్లో ఒక మంత్రిగా ప్రజల కోసం సోదరి రోజా అహర్నిశలు కషి చేస్తుంటే ఎందుకు ఓర్వలేకపోతున్నారన్నారు. తెలుగు జాతి ఆత్మగౌరవం కోసం తమ పార్టీ పుట్టిందంటూ చెప్పుకునే టీడీపీ పెద్దలు.. ఆడపడుచుల ఆత్మగౌరవం దెబ్బతీసేలా బండారు సత్యనారాయణ, అయ్యన్నపాత్రుడు మాట్లాడుతుంటే ఏవిధంగా సమర్థిస్తున్నారని ప్రశ్నించారు. చంద్రబాబు హయాంలో జరిగిన అవినీతి కుంభకోణాలు ఒక్కొక్కటి బయట పడుతుండటంతో తట్టుకోలేక టీడీపీ నాయకులు నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ అవుతు శ్రీశైలజారెడ్డి, నగర మహిళా అధ్యక్షురాలు పిల్లి కృష్ణవేణి, కార్పొరేటర్లు ఎండి షాహినా సుల్తానా, పెనుమత్స శిరీష సత్యం, ఇసరపు దేవి, ఉద్దంటి సునీత, బాలి గోవింద్, శర్వాణీ మూర్తి, కొంగితల లక్ష్మీపతి, నాయకులు అలంపూర్ విజయ్, ఉమ్మడి వెంకట్రావు, యరగొర్ల శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఇళ్ల రిజిస్ట్రేషన్లకు మార్గం సుగమం : విష్ణు

**ప్రజాశక్తి-విజయవాడ**

విజయవాడ నార్త్ మండల పరిధిలోని నిషేధిత భూముల జాబితా సెక్షన్ 22(ఏ) లో ఉన్న భూముల తొలగింపునకు మార్గం సుగమం అయిందని ఎమ్మెల్యే మల్లాది విష్ణు తెలిపారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ ఈనెల 3న జిల్లా రిజిస్ట్రార్ కు స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు ఓ ప్రకటనలో తెలిపారు. 22(ఏ) నిషేధిత భూముల జాబితా నుంచి సదరు భూములను తొలగించి.. జీవో నెం.4 ప్రకారం ఇకపై వారి పేరున రిజిస్ట్రేషన్ చేసి పూర్తి హక్కులు కల్పించటం జరుగుతుందన్నారు. దీని ద్వారా నార్త్ పరిధిలో 20,944 కుటుంబాలు ఎంతో కాలంగా ఎదుర్కొంటున్న భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం లభించనుందని మల్లాది విష్ణు అన్నారు. శాంతినగర్ లో 1,520 ప్లాట్లు., రాధానగర్, ప్రకాష్ నగర్, ప్రజాశక్తి నగర్లో 3,109., ఏపీఎస్ రెడ్డి రోడ్డులో 244, రాజీవ్ నగర్లో 2,507., వడ్డెర కాలనీలో 478., సుందరయ్య నగర్లో 877, ఎల్బీఎస్, పటేల్ నగర్లలో 1,106, వాంబే కాలనీ సెక్టార్-ఎ లో 1,106, సెక్టార్ - బి 345, సెక్టార్ - డి లో 668., సెక్టార్ -ఇ లో 525., సెక్టార్ - ఎఫ్ లో 521., సెక్టార్ - జి లో 750, న్యూ రాజరాజేశ్వరిపేటలో 2,939, బర్మా కాలనీలో 132, అజిత్ సింగ్ నగర్లో 4,297 ప్లాట్లతో పాటుగా కండ్రిక కలిపి మొత్తం 20,944 ప్లాట్లకు రిజిస్ట్రేషన్ చేయనున్నట్లు తెలియజేశారు. లబ్ధిదారులు గురువారం నుంచి సబ్ రిజిస్ట్రేషన్ కార్యాలయంలోని సదరు అధికారులను సంప్రదించి..రిజిస్ట్రేషన్ల ప్రక్రియ పూర్తి చేసుకోవాలని విష్ణు సూచించారు.



## ఉదయభానుకు సన్మానం

**ప్రజాశక్తి-జగ్గయ్యపేట:** అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉపాధ్యాయులందరికీ ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను శుభాకాంక్షలు తెలిపారు. పట్టణంలోని తొర్రగుంటపాలెం అర్బన్ హెల్త్ సెంటర్ నందు జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో భాగంగా ఉదయభానుని డివిజన్ ప్రైవేట్ స్కూల్స్ అసోసియేషన్ సభ్యులు సన్మానించారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ భవిష్యత్ తరాలను సమున్నతంగా తీర్చిదిద్దడంలో టీచర్లు నిర్వర్తిస్తున్న పాత్ర ప్రశంసనీయమైనదన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ప్రైవేట్ స్కూల్స్ అధ్యక్షులు కొమరగిరి భరద్వాజ్, సెక్రటరీ షేక్ కాలేశా, కోశాధికారి బోనం ప్రతాపరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిఐఎ యాప్ ఆవిష్కరణ

**ప్రజాశక్తి-మైలవరం**

స్థానిక లక్కిరెడ్డి హనిమిరెడ్డి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కంటిన్యూల్ ఇంటర్నల్ అసెస్మెంట్ యాప్ (సిఐఎ)ను రాష్ట్ర విద్యాశాఖ కమిషనర్ పోలా భాస్కర్ గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ కళాశాలల్లో విద్యాభివృద్ధి మౌలిక వసతుల కల్పనలో అగ్రగామిగా ఉంటుందని అన్నారు. డిగ్రీ పూర్తయిన ప్రతి విద్యార్థికి ఉద్యోగం కల్పించడమే లక్ష్యంగా విద్యాశాఖ అనేక కార్యక్రమాలను ప్రవేశపెడుతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రంలో ఎక్కడా లేని విధంగా విద్యార్థులకు అనేక అత్యధునాతన సౌకర్యాలు మైలవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఉన్నాయన్నారు. ఇందుకు కారణమైన దాత లక్కిరెడ్డి హనిమిరెడ్డిని ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో కళాశాల విద్యా అకాడమిక్ గైడెన్స్ ఆఫీసర్ తులసి, ప్రిన్సిపాల్ ఇళ్ల రవి తదితరులు పాల్గొన్నారు.

## సిఎం దిష్టిబొమ్మ దహనం

**ప్రజాశక్తి-మైలవరం:** కృష్ణాజలాలపై హక్కులను కాపాడాలని, చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు నిరసిస్తూ గురువారం సాయంత్రం స్థానిక ఎన్టీఆర్ విగ్రహం వద్ద సీఎం జగన్ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా సీఎం జగన్ డౌన్, డౌన్, సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ నినాదాలు చేశారు. అనంతరం మాజీ మంత్రి, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవినేని ఉమామహేశ్వర మాట్లాడుతూ కష్ణా జలాలను తెలంగాణ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు జగన్ తాకట్టు పెట్టాడని విమర్శించారు. కృష్ణా జలాలు రాకపోతే రాయలసీమ కృష్ణ గుంటూరుతో పాటు పలు జిల్లాలు ఎడారి అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు లంక లితీష్, బుదిటి రామారావు, చల్లా సుబ్బారావు, బుల్లిబాబు, మల్లెల రాధాకష్ణ తదితరులు పాల్గొన్నారు.



# చంద్రబాబు అరెస్టు దుర్మార్గం : టిడిపి

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో చంద్రబాబు అరెస్టు దుర్మార్గమని టిడిపి మైనార్టీ నాయకులు ఎం.ఎస్. బేగ్ అన్నారు. చంద్రబాబము అరెస్టు నిరసిస్తూ విజయవాడ పార్లమెంట్ సభ్యులు కేశినేని శ్రీనివాస్ (నాని) ఆదేశాల మేరకు ఎం.ఎస్ బేగ్ సారథ్యంలో గత 21 రోజులుగా విజయవాడ పశ్చిమ నియోజకవర్గం నందు రిలే నిరాహారదీక్ష 22వ రోజు గురువారం పార్టీ కార్యాలయం నందు 38 డివిజన్ అధ్యక్షులు సూరభి బాలు, క్లస్టర్ ఇంచార్జ్ నందం భవాని ప్రసాద్, ప్రధాన కార్యదర్శి భీమరశెట్టి ఈశ్వర్ మరియు టీమ్ టీడీపీ కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో రిలే నిరాహారదీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా బేగ్ మాట్లాడుతూ నిధుల దుర్వినియోగంలో చంద్రబాబు పాత్రకు ఆధారాలేకుండా అరెస్టు చేయటం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గం మహిళా అధ్యక్షురాలు సుఖాసి సరిత, మట్టి శ్రీలక్ష్మి నగర మైనార్టీ సెల్ అధికారి ప్రతినిధి అబ్దుల్ సత్తార్, శిరంశెట్టి నాగేంద్ర, నారాయణ, జిల్లా కార్యాలయ కార్యదర్శి సారిపల్లి రాధాకష్ణ పాల్గొన్నారు. **నందిగామ:** నందిగామ పట్టణ రైతు పేట టిడిపి కార్యాలయం వద్ద 23వ రోజు రిలే నిరాహార దీక్షలో వీరులపాడు మండలం వి.అన్నవరం, దొడ్డదేవరపాడు, చందర్లపాడు మండలం గుడిమెట్ల, పాత బెల్లంకొండవారిపాలెం టిడిపి నేతలు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్యేలు దేవినేని ఉమామహేశ్వరరావు, తంగిరాల సౌమ్య మద్దతు తెలిపారు. **జగ్గయ్యపేట:** 27 రోజులుగా పట్టణంలో జరుగుతున్న నిరాహార దీక్ష శిబిరంలో జగ్గయ్యపేట మండల టిడిపి అధ్యక్షులు కట్టా వెంకట నరసింహారావు అధ్యక్షతన వత్సవాయి మండల టిడిపి అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు ఆధ్వర్యంలో లింగాల గ్రామ సర్పంచ్ చల్లా విజయలక్ష్మి, ఎంపీటీసీ వేముల శివ, లింగాల అధ్యక్షులు పీట్ల కష్ణ, గంగవల్లి, పోచవరం అధ్యక్షులు తోట కృష్ణ సారథ్యంలో నాయకులు దీక్ష చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రీరాం రాజగోపాల్, నెట్టెం శివరామ్ పాల్గొన్నారు. **గంపలగూడెం:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్ అసమర్థత పాలనలో ప్రజలు మగ్గిపుతున్నారని గంపలగూడెం మండలం టిడిపి అధ్యక్షులు రేగళ్ల వీరారెడ్డి పేర్కొన్నారు. గత 23 రోజులుగా కొనసాగుతున్న రిలే దీక్షలో భాగంగా మండలంలోని పెద్దకొమెర గ్రామంలో దీక్ష కొనసాగించారు. ఈ కార్యక్రమంలో తెలుగు రైతు అధ్యక్షులు చెరుకూరి రాజేశ్వరరావు, తిరువూరు ఇంచార్జ్ దేవదత్తు పాల్గొన్నారు. జనసేన నాయకులు చింతలపాటి వెంకటకృష్ణ మద్దతు తెలిపారు.


వన్‌టౌన్‌లో...


జగ్గయ్యపేటలో...

ప్రజాశక్తి

3

జిల్లా వార్తలు

శుక్రవారం 6 అక్టోబర్ 2023

# పలుచోట్ల 'ఆరోగ్య సురక్ష' వైద్య పరీక్షలు




పమిడిముక్కలలో...

**ప్రజాశక్తి-మోపిదేవి :** ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి నిరంతరం పేద ప్రజల కోసం పరితపిస్తున్నారని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు కొనియాడారు. మోపిదేవి మండల పరిధిలోని పెదప్రోలులో గల జిల్లా పరిషత్ హై స్కూల్ ల్లో గురువారం జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో రమేష్ బాబు ముఖ్య అతిథిగా పాల్గొని, ప్రారంభించారు. సర్పంచ్ పోలిమెట్ల యేసుబాబు అధ్యక్షతన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యురాలు హారిక పర్యవేక్షణలో జరిగిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని మండల పరిషత్ ప్రత్యేక అధికారి ఎస్ గోవిందు, ఎండిఓ శ్రీనివాసరావు, తాసిల్దార్ కూరపాటి నవీన్ కుమార్ లు పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో దివి మార్కెట్ కమిటీ ఛైర్మన్ కొక్కిలిగడ్డ వీర వెంకటేశ్వరరావు, పిఎసిఎస్ ఛైర్ పర్సన్ ఆది రాంబాబు, సర్పంచ్ గరికిపాటి వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి కొల్లిపర రామ కోటేశ్వరరావు, వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ మత్తి వెంకట సత్యనారాయణ పాల్గొన్నారు. **ప్రజాశక్తి ఘంటసాల :** ఘంటసాల మండల పరిధిలోని మల్లంపల్లి గ్రామ సచివాలయ ప్రాంగణంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఏఎంసీ ఛైర్మన్ వేమూరి వెంకట్రావు, సర్పంచ్ బెల్లంకొండ అమలేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యురాలు కొలుసు ఝాన్సీలక్ష్మిలు గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వెంకట్రావు మాట్లాడుతూ కార్పొరేట్ హాస్పటల్లో లక్షలాది రూపాయలు ఖర్చు పెట్టుకుని ప్రజలు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు సీఎం జగన్మోహన్ రెడ్డి గ్రామీణ ప్రాంతాల్లోకి వైద్యులను పంపి ఉచితంగా వైద్యసేవలు అందిస్తున్నట్లు తెలిపారు. 432 మంది రోగులను పరీక్షించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ బి.రామా నాయక్, ఎంపీడీవో కె.వి.సుబ్బారావు, ఈవోపిఆర్డీ గుత్తికొండ కిషోర్, మండల పరిషత్ ఏవో శ్రీనివాస చంద్, పంచాయ తీ కార్యదర్శి యార్లగడ్డ శివరామప్రసాద్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-ఉంగుటూరు (గన్నవరం) :** ఉంగుటూరు మండలం తేలప్రోలు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు " జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహించారు. మొత్తం 453 మందికి పరీక్షలు నిర్వహించి మందులు అందించారు. ఈకార్యక్రమంలో ఎం.పి.డి.ఓ జి.ఎస్.వి శేషగిరిరావు, వైద్యాధికారులు డాక్టర్ కె.వాణి, డాక్టర్ వి.లావణ్య , గ్రామ సర్పంచ్ లాం దిబోరా , వార్డు సభ్యులు కుమార్ తదితరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-చల్లపల్లి :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పేదలకు సంపూర్ణ ఆరోగ్యం అందించటమే ధ్యేయంగా కృషి చేస్తున్నారని జడ్పీటీసీ రాజులపాటి కళ్యాణి అన్నారు. బుధవారం చల్లపల్లి పడమట వీధి ఉప ఆరోగ్య కేంద్రం వద్ద పరిధిలోని క జగనన్న ఆరోగ్య రక్ష కార్యక్రమం జరిగింది.. ఈ శిబిరాన్నిజడ్పీటీసీ కళ్యాణి, సర్పంచ్ పైడి పాముల కష్ణకుమారి సంయుక్తంగా ప్రారంబించారు. ఈ సందర్బంగా కళ్యాణి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో సీఎం జగన్ ప్రభుత్వ వైద్య రంగాన్ని మునుపెన్నడూ లేని స్థాయిలో అద్భుతమైన ఆధునిక పరికరాలతో అభివద్ధి చేశారన్నారు. అన్ని ఆసుపత్రుల్లో వైద్యులకు, మందులకు కొరత లేకుండా సమర్థవంతంగా పర్యవేక్షిస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమం లో ఎంఈఓ-2 పరసా వెంకటేశ్వరరావు, మండల వైద్యాధికారిణి డాక్టర్ కేవీ పద్మావతి పర్యవేక్షణలో వైద్యులు, సిబ్బంది సేవలు అందించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షులు శీరం వెంకట సత్యనారాయణ (నాని), పాగోలు నాగ సీతారామారావు (ఫణి) పాల్గొన్నారు. **ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** మండలంలోని విన్నకోట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని విన్నకోట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం జగనన్న సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విన్నకోట పంచాయతీ పరిధిలోని నుండి వచ్చిన 334 మందికి అవసరమగు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం మందులు ఉచితంగా పంపిణీ చేశారు. కంటి పరీక్షలు చేసి అవసరం ఉన్న వారికి కళ్ళ జోళ్ళు అందజేశారు. హై స్కూల్ విద్యార్థులకు కూడా వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ఆర్డీవో పద్మావతి, వై.యస్.ఆర్. పార్టీ నాయకులు పాలేటి చంటి, సర్పంచ్ ముత్యాల సాంబయ్య, వైస్ ఎంపీపీ శాయన వెంకట పూర్ణ రవి కుమార్, చినగొన్నూరు సర్పంచ్ కోటప్రోలు శివ నాగ జయ ప్రసాద్ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పెదపారుపూడి :** ఆరోగ్య ఆంధ్రప్రదేశ్గా తీర్చిదిద్దటమే నవ యువ ముఖ్య మంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ముఖ్య ఉద్దేశం అని ఎంపీపీ గోగం సురేష్ అన్నారు. గురువారం చినపారుపూడి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొని ఆ శిబిరాన్ని ఎంపీపీ ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి ఒక్కరి ప్రతి ఇంటికి వైద్య సిబ్బంది పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు



ఘంటసాలలో..



పెదపారుపూడిలో...

అవసరమైన వారికి సర్జరీలు కూడా చేయటానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జాజుల శ్రీనివాసరావు ,గోళ్ళ సోమేశ్వరరావు ,మూల్పురి హరీష్ ,జాజుల చిన్నారి ,తాసిల్దార్ వి నాగభూషణం ,ఎంపీడీవో యద్దనపూడి రామకష్ణ చోరగుడి ఇశ్రాయేలు ,పాగోలు చక్రవర్తి ,తరులు పాల్గొన్నారు. **ప్రజాశక్తి-పమిడిముక్కల :** గ్రామాల్లో వైద్య సేవలు ఇంటింటికి ప్రతి ఒక్కరికి అందాలని వైయస్ జగన్మోహన్ రెడ్డి జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ద్వారా వైద్య సేవల అందజేస్తున్నారని అయినంపూడి గ్రామ సర్పంచ్ ఏనుగు బేబీ అన్నారు. గురువారం మండలంలోని అయినంపూడి సచివాలయంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ వైయస్ జగన్మోహన్ రెడ్డి నవరత్నాల ద్వారా పేదలకు సంక్షేమ ఫలాలు అందజేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలోఎండిఒ విటల్ పాల్, మండల ఉపాధ్యక్షులు కొడమంచిలి మహేష్, గంజాల సీతారామయ్య, వైయస్సార్ పార్టీ నాయకులు బొల్లా సాంబశివరావు, తిరుమలశెట్టి బోసుబాబు, మేరుగు బాలాజీ, మాగంటి విజయదుర్గ పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** మండల పరిధిలోని పులిగడ్డ గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురువారం ఎంపీపీ స్కూల్లో నిర్వహించారు. కార్యక్రమంలో అవనిగడ్డ ఎంపీపీ తుంగల సమితి దేవి, జడ్పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, తాసిల్దార్ ఎల్ వి ఎస్ రామకష్ణ, ఎంపీడీవో మరియా దేవి, గ్రామ సర్పంచ్ దాసరి విజయ్ కుమార్, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరరావు, వైసీపీ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, మండల పార్టీ కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ నజీర్ భాష షేక్ నజీర్ భాష, గ్రామ ఉపసర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు పాల్గొనగా 487 మంది కి వైద్య పరీక్షలు నిర్వహించారు.

## పారిశుధ్యం మెరుగుదలకు చర్యలు

**ప్రజాశక్తి-గుడివాడ :** గుడివాడ పట్టణంలో శానిటేషన్ అస్తవ్యస్తంగా తయారైందని మాజీ మున్సిపల్ ప్రతిపక్ష నేత చోరగుడి రవికాంత్ అరోపించారు. గురువారం అయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ మున్సిపాలిటీలో శానిటేషన్ అస్తవ్యస్తంగా ఉందన్నారు. మెప్మాలో అవినీతి పెరిగిపోయిందన్నారు. డెంగ్యూ జ్వరాలుతో ప్రజలు అసుపత్రి పాలైవుతున్నారన్నారు. టిడ్కో గృహాల విషయంలో లబ్ధిదారులకు అన్యాయం చేస్తున్నారని అరోపించారు. వెంటనే అధికారులు స్పందించి శానిటేషన్ పూర్తిస్థాయిలో జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు.

## ఉత్సవరాట ప్రతిష్ట

**ప్రజాశక్తి-గుడివాడ :** స్థానిక 8వ వార్డు పెద్ద వీధిలో వెంచేసియున్న శ్రీ వడ్డపోలమాంబ అమ్మవారి దేవస్థానంలో నిర్వహించనున్న శ్రీదేవి శరన్నవరాత్రుల మహోత్సవాల్లో భాగంగా గురువారం ఉత్సవరాట ప్రతిష్ట కార్యక్రమాలు శాస్త్రోక్తంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని వైసిపి జిల్లా నాయకుడు మండలి హనుమంతరావు, నాయకులు వల్లూరిపల్లి సుధాకర్, కొంకితల ఆంజనేయ ప్రసాద్, చుండూరి శేఖర్ స్థానిక పెద్దలు, వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య పూజా కార్యక్రమాలు నిర్వహించి ఉత్సవ రాటను ప్రతిష్టించారు.



## విద్యాభివృద్ధికి దాతల సహకారం అభినందనీయం

**ప్రజాశక్తి-హనుమాన్‌జంక్షన్:** విద్యాభివృద్ధికి దాతల సహకారం అభినందనీయమని దాతల సహకారాన్ని సద్వినియోగం చేసుకోవాలని విద్యార్థులకు హెచ్ఎం ఎన్ లోదర్ పాల్ సూచించారు. రేమల్లె హైస్కూల్కు నందిగం సువర్చలాదేవి ఆమె భర్త గన్నే వెంకటేశ్వరరావు జ్ఞాపకార్థం పాఠశాల అవసరాల కోసం రూ.25 వేల ప్రింటర్, స్కానర్ గురువారం ప్రధానోపాధ్యాయులు ఎన్ లోదర్ పాల్ అందజేశారు. ఈ సందర్భంగా హెచ్ఎం ఎన్. లోదర్‌పాల్ మాట్లాడుతూ విద్యార్థుల, పాఠశాల అవసరాలను తీర్చడంలో సువర్చల ముందుంటారని, దాతల ప్రోత్సా హాన్ని అందుకుని బాగా చదువుకోవాలని సూచిం చారు. దాత సువర్చల మాట్లాడుతూ మనం తీసుకునే స్థానం నుంచి ఇవ్వగలిగిన స్థాయికి ఎదగాలంటే క్రమశిక్షణ పట్టుదల విద్య ద్వారానే సాధ్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఉపాధ్యాయులు దారపు రెడ్డి భాస్కర్ రావు ,పర్సా రాజేష్, కే వెంకట కుమారి, స్టాఫ్ సెక్రటరీ వెలమర్తి రవిబాబు, తెలుగు ఉపాధ్యాయులు డి పార్థసారథి పాల్గొన్నారు.

## లంకమ్మ హుండీ ఆదాయం రూ.7. 89 లక్షలు

**ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డలో వేంచేసియున్న లంకమ్మ అమ్మవారి హుండీ ఆదాయం గురువారం లెక్కించారు ఐదు నెలల 25 రోజులకు గాను ఏడు లక్షల 88వేల తొమ్మిది వందల పది రూపాయలు అని ఆలయ ఈవో యార్లగడ్డ శ్రీనివాసరావు తెలిపారు. గురువారం మచిలీపట్నం డివిజన్ దేవాలయాల అధికారి కే శ్రీనివాసరావు ఆధ్వర్యంలో ఆలయ ఛైర్మన్ అన్నపురెడ్డి రామదాసు ఈవో శ్రీనివాసరావు సమక్షంలో హుండీ ఆదాయాన్ని లెక్కించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.



హుండీ నగదు లెక్కిస్తున్న దృశ్యం



## దస్తావేజు లేఖర్ల నిరసనకు మద్దతు

**ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) :** వైసిపి ప్రభుత్వం తీసుకున్న నూతన రిజిస్ట్రేషన్ 2.0 వల్ల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని దస్తావేజు లేఖరులు, అసిస్టెంట్లు, డిటిపి ఆపరేటర్లు జిరాక్స్ సెంటర్ల నిర్వహుకులు మనుగడ ప్రశ్నార్ధకంగా మారనుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి, నగర అద్యక్షులు కె చంద్రశేఖర్ అన్నారు. ప్రభుత్వం తీసుకున్న నూతన రిజిస్ట్రేషన్ 2.0 నీ వ్యతిరేకిస్తు మచిలీపట్నం దస్తావేజు లేఖరులు చేపట్టిన పెన్ డౌన్,మరియు నిరవధిక నిరసన దీక్ష శిబిరాన్ని చంద్ర శేఖర్ గురువారం సందర్శించి దస్తావేజు లేఖర్లకు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా చంద్ర శేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వ తీసుకువచ్చిన నూతన రిజిస్ట్రేషన్ విధానము వలన ఆంధ్ర రాష్ట్రం లో వేలాదిమంది దస్తావేజు లేఖరులు, అసిస్టెంట్లు, డిటిపి ఆపరేటర్లు జిరాక్స్ సెంటర్ల నిర్వహుకుల కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదం ఏర్పడిందన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో దస్తావేజ లేఖర్ల సంఘ అద్యక్షులు వాడపల్లి బాలజి సువర్ణ కుమార్, సర్దార్ రహిం,ఎన్ తుకారాం, వి.వేణుగోపాల్ రావు, ఎం యుగ సారథి , ఎన్. ఇందు ప్రసాద్ లు పాల్గొన్నారు.

## రహదారికి మరమ్మతులు

**ప్రజాశక్తి-గుడివాడ :** స్థానిక మినీ బైపాస్ రోడ్డుకు వెళ్ళే రహదారికి ప్రభుత్వం వెంటనే స్పందించి మర మ్మతులు చేయిం చడం పట్ల జన సేన నాయకుడు డాక్టర్ మాచర్ల రామ కృష్ణ(ఆర్.కె) కతజ్ఞతలు తెలిపారు. గురువారం బైపాస్ రోడ్డులో చేస్తున్న మర్మమతులను ఆర్కె పరిశీలించి, తమ పోరాటంతో నేడు అధికారులు స్పందించి మర్మమత్తులు చేయడం పట్ల ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. కృతజ్ఞతలు తెలిపిన వారిలో జనసేన నాయకులు షేక్ మీరాషరీఫ్, నూనె అయ్యప్ప, దివిలి సురేష్, కె.కిరణ్, శివ, చరణ్, తేజ్, శివాలు ఉన్నారు.



రోడ్డుకు మర్మతులు చేస్తున్న దృశ్యం



సమావేశంలో మాట్లాడుతున్న తెలుగు మహిళా నాయకలు

## రోజా వ్యాఖ్యలు హాస్యాస్పదం

**ప్రజాశక్తి-గుడివాడ :** 'నేడు నన్ను తిట్టారు, మా అమ్మను, నా కూతుర్ని తిడుతున్నారంటూ' బోరుబోరున ఏడుస్తున్నా రోజాను చూస్తుంటే అసహ్యంగా ఉందని తెలుగు మహిళా రాష్ట్ర నాయకురాలు సాయిన పుష్పవతి, సర్పంచ్ మానేపల్లి ఝాన్సీ, యార్లగడ్డ సుధారాణి, గోర్ల శ్రీలక్ష్మీ, కొల్లి రమ్యలు అన్నారు. గురువారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వారు మాట్లాడుతూ నేడు రోజాకు మహిళ అని గుర్తుకు రావడం గొప్ప విషయమన్నారు. గతంలో అమె వంగల పూడి అనిత, భువనేశ్వరి, బ్రహ్మణిలనే కాకుండా పవన్‌కల్యాణ్, బాలకృష్ణ, లోకేష్‌లతో పాటు 73 సంవత్సరాల ఉన్న చంద్రబాబును ఎలాపడితే అలా మాట్లాడిన రోజా నేడు బోరు బోరు విలపించడం విడ్డూరంగా ఉందన్నారు. ఇప్పటికైన నీవు తిట్టే వారికి కుటుంబం ఉందని గుర్తు పెట్టుకోవాలన్నారు. ఈ సమావేశంలో తెలుగు మహిళ నేతలు వేమూరి సుజాత, మాదాల సునీత, యలమంచిలి సుష్మ, బొర్రా శాంతి, వేమూరి ప్రతిమ తదితరులు పాల్గొన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న సిపి కాంతి రాణా టాటా, ఇఒ భ్రమరాంబ

## దసరా ఉత్సవాల ఏర్పాట్లు పరిశీలన

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి, దుర్గగుడి ఆధ్వర్యంలో 2023 జరిగే దసరా శరన్నవరాత్రి మహోత్సవాలను పురస్కరించుకుని గురువారం ఎన్.టి.ఆర్. జిల్లా పోలీస్ కమిషనర్ కాంతి రాణా, దేవాదాయ శాఖ కమిషనర్ ఎస్. సత్యనారాయణ, ఆలయ కార్యనిర్వాహనాధికారి దర్భముళ్ల భ్రమరాంబ క్షేత్ర స్థాయిలో ఏర్పాట్లను పరిశీలించారు. శ్రీ అమ్మవారి దర్శనార్థం విచ్చేయు భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా దేవస్థానం వారు చేస్తున్న ఏర్పాట్లను పరిశీలించారు. ఇందులో భాగముగా కొండ పైన, కొండ క్రింద క్యూ లైన్ ఏర్పాట్లు, ప్రసాదం కౌంటరులు, విఎంసి వద్ద హోల్డింగ్ ప్రదేశం, పార్కింగ్ తదితర ప్రదేశముల వద్ద ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు సూచనలిచ్చారు. ఈ కార్యక్రమంలో తూర్పు జోన్ డిసిపి విశాల్ గున్ని, ఎఐజి ఎం.రవీంద్రబాబు, ఆలయ కార్యనిర్వాహక ఇంజినీర్ లింగం రమాదేవి, పశ్చిమ ఏసిపి కె.హనుమంతరావు, సి ఐ సురేష్ రెడ్డి, పోలీస్ అధికారులు మరియు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## దేవస్థానం మాజీ చైర్మన్ శ్రీనివాసరావు మృతి

**ప్రజాశక్తి-నందిగామ:** నందిగామ అంబారుపేట శ్రీ సత్యమ్మ తల్లి



దేవస్థానం మాజీ చైర్మన్ కంసాని శ్రీనివాసరావు (57) అనారోగ్యంతో చికిత్స పొందుతూ గురువారం మృతిచెందారు. కంసాని శ్రీనివాసరావు అంబారుపేట గ్రామంలో టిడిపి అభివృద్ధికి పని చేశారు. ఆయనకు భార్య, పిల్లలు ఉన్నారు. మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు, మాజీ ఎంఎల్ఎ తంగిరాల సౌమ్య తదితరులు నివాళులు అర్పించారు.

## ఉపకార వేతనంపై అవగాహన

**ప్రజాశక్తి-మైలవరం:** స్థానిక లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో నార్త్ సౌత్ ఫౌండేషన్ ఉపకార వేతన గురించిఅవగాహన కార్యక్రమం గురువారం జరిగింది. ఈ కార్యక్రమంకు ముఖ్య అతిథిగా డిస్ట్రిక్ట్ కేబినెట్ సెక్రటరీ, హెల్త్ డిస్ట్రిక్ట్ 316డి లయన్ కామినేని అచ్యుత బాబు ప్రిసైడింగ్ ఆఫీసర్ నార్త్ సౌత్ ఫౌండేషన్ - విజయవాడ చాప్టర్ కోఆర్డినేటర్, లయన్స్ ఎడ్యుకేషనల్ స్కాలర్‌షిప్స్ - డిస్ట్రిక్ట్ ఛైర్పర్సన్ సురపనేని వెంకట రత్నం, ప్రిన్సిపాల్ డా.కె.అప్పారావు , రెడ్ క్రాస్ సొసైటీ సెక్రటరీ, ట్రెజరర్ గూడూరు నాగి రెడ్డి పాల్గొన్నారు. ముఖ్య అతిథి గా విచ్చేసిన శ్రీ సూరపనేని వెంకట రత్నం మాట్లాడుతూ 1989 నుండి ప్రతిభ కలిగి ఆర్థికంగా వెనుకబడిన పేద విద్యార్థిని విద్యార్థుల కోసం అమెరికాలోని చికాగో రాష్ట్రం నందు స్థిరపడిన డాక్టర్ రత్నం చిట్లూరి మరికొందరి ప్రవాస భారతీయుల సహకారంతో ఈ స్కాలర్‌షిప్స్ అందజేయడం జరుగుతుంద నారు.మొట్టమొదట పది మందితో మొదలై నేడు 2000 మందికి పైగా ఈ స్కాలర్‌షిప్ ఇవ్వడం జరిగిందన్నారు. విజయవాడ చాప్టర్ నుండి 2022-23 విద్యా సంవత్సరానికి 1100కి పైగా అందజేశామని అందులో లకిరెడ్డి బాలిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాల లోని 87 మందికి 22.75లక్షల రూపాయలు అందుకోవడం చాలా ఆనందించతగిన విషయమని, ప్రతి ఒక్కరికి 25వేల రూపాయల చొప్పున అందించడం జరుగుతుందని ప్రతి ఒక్క అర్హులు ఈ స్కాలర్‌షిప్ అందుకోవడం కోసం అందరికి అవగాహనా కల్పించే ఉద్దేశ్యంతో మొట్ట మొదటగా ఎల్ బి ఆర్ సి ఈ కళాశాలలో నిర్వహిస్తున్నా మన్నారు. మొదటిగా అప్లై చేసుకునేవారికి రెన్యువల్ చేసుకునేవారికి పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. చివరి తేదీ వరకు వేచిఉండకుండా త్వరగా దరఖాస్తు చేసుకోవాలని కోరారు. డా.కె.అప్పారావు మాట్లాడుతూ నార్త్ సౌత్ ఫౌండేషన్ వారి ద్వారా ఇటువంటి స్కాలర్‌షిప్స్ పొందడం నిజంగా మన కాలేజ్‌కు. విద్యార్థినీ విద్యార్థులకు చాలా గర్వకారణమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ బి. శివహరి ప్రసాద్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



జగ్గయ్యపేటలో...



వీరులపాడులో...



రెడ్డిగూడెంలో...

# ప్రతి కుటుంబానికీ ఆరోగ్య భద్రత

## సురక్ష వైద్య శిబిరాల ప్రారంభంలో ఎంఎల్‌ఎలు

**ప్రజాశక్తి-మైలవరం:** జగనన్న ఆరోగ్య సురక్షతో ప్రతి కుటుంబానికి ఆరోగ్య భద్రత లభిస్తుందని స్థానిక ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాద్ అన్నారు. మండలంలోని చంద్రగూడెం ఆర్‌సియం స్కూల్ వద్ద గురువారం ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సురక్ష కార్యక్రమంలో ఏడు రకాల వైద్య పరీక్షలు చేసి వారి ఆరోగ్య సమస్యలను ముందుగానే గుర్తించి వైద్య సేవలు మందులు అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి శ్రీనివాసరావు, ఏఎంసీ చైర్మన్ అప్పిడి సత్యనారాయణ రెడ్డి, ఎంపీపీ లక్ష్మీ ప్రసన్న రాణి, జడ్పిటిసి తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు. **రెడ్డిగూడెం:** మండలంలోని ముచ్చినపల్లి గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష పథకం మెడికల్ క్యాంపును ఎమ్మెల్యే వసంత వెంకటకృష్ణప్రసాద్ పరిశీలించారు. రోగులకు చేస్తున్న వైద్య పరీక్షలపై వాకబు చేశారు. పోషకాహార ప్రదర్శనను తిలకించారు. **వీరులపాడు :** బోడవాడ గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్రాలను స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్‌మోహన్‌రావు ప్రారంభించారు. ఐసిడిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పౌష్టికాహార పదార్థాలతో తయారు చేసిన స్టాల్‌ను పరిశీలించారు. **జగ్గయ్యపేట:** పేద ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలు ఉచితంగా అందించాలనే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రారంభించారని ప్రభుత్వవిప్ సామినేని ఉదయభాను అన్నారు. పట్టణంలోని తొర్రగుంటపాలెం అర్బన్ హెల్త్ సెంటర్‌కాకాని నగర్, ఆర్టీసీ కాలనీ, సీతారాంపురం రైల్వే వ్యాగాన్ రోడ్డు, మీసేవ బిల్డింగు, ముక్త్యాల రోడ్డు సచివాలయాల పరిధి వారికి ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర, కేడీసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ తన్నీరు నాగేశ్వరరావు, విజయవాడ దుర్గగుడి డైరెక్టర్ నంబూరి రవి, పట్టణ కౌన్సిలర్లు కొలగాని రాము, నూకల సాంబ, గుంజుపల్లి వెంకట్రామయ్య, పూసల పుల్లారావు, తన్నీరు నాగేంద్ర పాల్గొన్నారు. **గంపలగూడెం:** పెద్దకొమెరలో



గంపలగూడెంలో...

ఏర్పాటు చేసిన వ్యై శిబిరాన్ని గంపలగూడెం ఎంపీడీవో వైపి రెడ్డి ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఊటుకూరు, గంపలగూడెం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు 638 మందికి పరీక్షలు నర్వహించారు. **కంచికచర్ల:** గొట్టుముక్కల గ్రామంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నందిగామ ఎమ్మెల్యే డాక్టర్ మొండితోక జగన్మోహనరావు ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ శంకరబాబు, ఎంపిడిఓ కె బాల శంకరరావు, వైసిపి నాయకులు గుదే రంగారావు, కార్యదర్శి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు. **నందిగామ:** నందిగామ పట్టణ శివారు అనాసాగరంలో జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎమ్మెల్యే మొండితోక జగన్మోహనరావు ప్రారంభించగా ఎమ్మెల్సీ డాక్టర్ మొండితోక అరుణ్‌కుమార్ సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి చైర్మన్ మహమ్మద్ మస్తాన్, మున్సిపల్ కమిషనర్ జయరాం డాక్టర్ సత్యవతి పాల్గొన్నారు.



## బండారు దిష్టిబొమ్మ దహనం

**ప్రజాశక్తి-భవానీపురం**

స్థానిక విద్యాధరపురం వంగవీటి మోహన రంగ సెంటర్ వద్ద రాష్ట్ర వైసిపి పిలుపు మేరకు మాజీ మంత్రి, పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు ఆదేశాల మేరకు గురువారం పశ్చిమ నియోజకవర్గంలో ఉన్న వైసిపి మహిళలు తెలుగుదేశం పార్టీ నాయకుడైన బండారు సత్యనారాయణ దిష్టి బొమ్మను దగ్ధం చేశారు ఈ కార్యక్రమానికి నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఇండస్ట్రియల్ డెవెలప్మెంట్ చైర్మన్ బండి పుణ్యశీల, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మి, పుణ్యశీల మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ నాయకుడు బండారు సత్యనారాయణ రాష్ట్ర మంత్రి రోజాపై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తున్నామన్నారు వెంటనే రోజాకి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు మహిళలకు మంచి చేస్తున్న ప్రభుత్వం వైకాపా అయితే మహిళలలను కించపరిచే పార్టీ తెలుగుదేశం అని దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో మహిళా కార్పొరేటర్లు మైలవరపు రత్నకుమారి, మైలవరపు మాధురి లావణ్య, అత్తలూరి ఆదిలక్ష్మి, పడిగపాటి చైతన్య రెడ్డి, 50వ డివిజన్ వైసిపి ఇంచార్జ్ బంక విజయ, అరె కటిక కార్పొరేషన్ డైరెక్టర్ మంజు భార్గవి పాల్గొన్నారు.

## ఉచిత పశువైద్య శిబిరం

**ప్రజాశక్తి-మైలవరం:** జి కొండూరు మండలం వెల్లటూరు శివారు భీమవరంపాడు గ్రామంలో గురువారం ఉచిత పశువైద్య శిబిరం నిర్వహించారు. కృష్ణాజిల్లా శ్రీ సత్యసాయి సేవా సంస్థలు, విజయవాడ సీతారాంపురం వారి ఆధ్వర్యంలో జరిగిన ఈ శిబిరంలో పశు వైద్య శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ హరిహరనాథ్ రైతులకు పశుపోషణలపై సూచనలు, సలహాలు ఇచ్చారు. అనంతరం పశు పోషకులకు ఉచితంగా వివిధ రకాల మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలగలేరు పశువైద్యాధికారి మురళీకృష్ణారెడ్డి, సేవా సమితి సభ్యులు టీజేఆర్ గుప్తా పాల్గొన్నారు.

## జర్నలిస్టుల నిరసన

**ప్రజాశక్తి-వీరులపాడు:** కేంద్ర ప్రభుత్వ నిఘా సంస్థలు తమ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ మీడియాపై దాడులకు తెగబడటాన్ని వ్యతిరేకిస్తూ జుజ్జూరులో జర్నలిస్టులు గురువారం ధర్నా నిర్వహించారు. న్యూఢిల్లీలో ఈ నెల 3వ తేదీన ఒకే రోజు 46 మంది జర్నలిస్టులు, రచయితలు, కవులు, కళాకారులపై దాడులు చేసి అరెస్టు చేసిన చర్యను తీవ్రంగా వ్యతిరేకించారు. ఈ కార్యక్రమంలో గురజాల శ్రీనివాసరావు, పత్తిపాటి వాసు, గౌస్, జర్నలిస్ట్ లాల్ అహ్మద్ గౌస్, కందుల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## నూతన కార్యవర్గం

**ప్రజాశక్తి-నందిగామ:** నందిగామ పట్టణంలోని నెహ్రూ నగర్ లో గల కమ్మ కళ్యాణ మంటపం నందు నూతన కమ్మ కళ్యాణ మండపం కమిటీని ఏర్పాటు చేశారు. కమ్మ (హాస్టల్) కళ్యాణ మండపం అధ్యక్షుడు చెన్నుపాటి సాంబశివరావు. (శివయ్య.), సెక్రటరీగా నర్వనేని మురళి, ట్రెజరర్ గా కొమ్మినేని దుర్గాప్రసాద్, కమిటీ ప్రతినిధులుగా రావూరి రవి, రావూరి చిన్న, యార్లగడ్డ వెంకటేశ్వర రావు, తోట శ్రీనివాసరావు, కోవెలమూడి సురేష్, కొంగర బ్రహ్మంలను ఎన్నుకున్నారు.



## అవయవదానంపై అవగాహన

**ప్రజాశక్తి-వన్‌టౌన్**

అవయవదానం చేయడం ద్వారా మరో ప్రాణం కాపాడవచ్చని అమ్మా ఐ ఆర్గాన్ అండ్ బాడీ డొనేషన్ ప్రొమెటర్స్ ఆర్గనైజేషన్ వ్యవస్థాపకులు గంజి ఈశ్వర లింగం తెలిపారు. అమ్మా ఐ ఆర్గాన్ అండ్ బాడీ డొనేషన్ ప్రొమోటర్స్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో బుధవారం భవానీపురం నారాయణ జూనియర్, ఎన్ఆర్ఐ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు రక్త, నేత్ర, అవయవదానాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఈశ్వర మాట్లాడుతూ మరణించిన తరువాత శరీరాన్ని వైద్య కళాశాలకు అప్పగించిన వైద్య విద్య అభ్యసించే విద్యార్థులకు వారి పాఠ్యాంశ ప్రయోగాలకు ఉపయుక్తం అవుతుందన్నారు. బ్రెయిన్ డెడ్ అయిన వ్యక్తి శరీర భాగాలు గుండె, ఊపిరితిత్తులు, కాలేయం, మూత్ర పిండాలు, కళ్లు, చర్మం అవసరమైన వారికి ఉపయోగించే వైద్య విధానాలు అందుబాటులో ఉన్నాయన్నారు. సంస్థ విజయవాడ ప్రతినిధి, ఉపాధ్యాయులు పులిపాటి దుర్గారావు మాట్లాడుతూ మహిళలు ఎక్కువ పొడవు కేశాలు వున్న వారు ఆసక్తి వుంటే తమ కేశాలు హెయిర్ బ్యాంక్‌కు దానం చేయవచ్చన్నారు. అలా సేకరించిన కేశాలను కేన్సర్ చికిత్సలో జుట్టు కోల్పోయిన మహిళలకు ఉచితంగా అందిస్తారన్నారు. వాసన్ కంటి ఆసుపత్రి కార్నియా సేకరణ కార్యకర్త రవి శరీరం నుంచి సేకరించిన కార్నియాలను చూపించి వివరించారు. ఈ కార్యక్రమంలో నారాయణ కళాశాల ప్రిన్సిపాల్ లింగయ్య, ఎన్ఆర్ఐ ప్రిన్సిపాల్ రాంబాబు పాల్గొన్నారు.

# 'చలో ఢిల్లీ'ని జయప్రదం చేయండి : కెవిపిఎస్



సంతకాలు సేకరిస్తున్న నాయకులు

**ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) :** ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ చట్టం పటిష్టంగా అమలు చేయాలని ఎస్సీ, ఎస్టీ అత్యాచార కేసుల్లో 41 సిఆర్‌పిసి నిబంధనలు రద్దు చేయాలని, జస్టిస్ పున్నయ్య కమిషన్ సిఫారసులు అమలు చేయాలని, కెవిపిఎస్ కష్ణాజిల్లా అధ్యక్షులు సిహెచ్ సిహెచ్ రాజేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దళిత హక్కులు సామాజిక న్యాయం కోసం డిసెంబర్ 4న చలో ఢిల్లీ చేసి భారత రాష్ట్రపతికి సంతకాల సేకరణ చేసి వినతి పత్రం అందజేయుట కొరకు కెవిపిఎస్ మచిలీ పట్నం నగర కమిటీ ఆధ్వర్యంలో మచిలీపట్నం నగరంలో 24, 25 డివిజన్ లో సంతకాల సేకరణ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు సిహెచ్ రాజేష్ మాట్లాడుతూ ఉపాధి చట్టం క్రింద 200 రోజులు పని కల్పించి రోజుకు 600 రూపాయలు కూలి ఇవ్వాలని, కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సులను అమలు చేయాలని, స్మశాన వాటికలో పనిచేస్తున్న కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని, గహ నిర్మాణ దళితులకు గహ నిర్మాణానికి 5 లక్షల రూపాయలు ఇవ్వాలని, కళ్యాణమస్తు పథకం లో దళితులకు పదో తరగతి విద్యార్థి తీసివేయాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలో అన్ని దళితపేటలో సంతకాల సేకరణ చేసి డిసెంబర్ 4న కెవిపిఎస్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో భారత రాష్ట్రపతి కి వినతిపత్రం అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కొడాలి శర్మ,మచిలీపట్నం నగర అధ్యక్షులు ఎంఎ బెనర్జీ, సిఐటియు జిల్లా కోశాధికారి బూర. సుబ్రహ్మణ్యం మచిలీపట్నం కెవిపిఎస్ కమిటీ సభ్యులు నిమ్మకాయల రాజు, శరత్ బాబు తదితరులు పాల్గొన్నారు.



## రిజిస్ట్రేషన్ కార్యాలయంలో సర్వర్ కష్టాలు

**ప్రజాశక్తి-గన్నవరం :** రిజిస్ట్రేషన్ కార్యాలయంలో నిత్యం సర్వర్లు ఆగిపోవడంతో జనాలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. గురు వారం ఎంతోమంది ఉదయం 10 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు కార్యాలయం వద్దని పడిగాపులు పడాల్సి వచ్చింది. ప్రభుత్వం రిజిస్ట్రేషన్ లో తీసుకువచ్చిన నూతన విధానం వల్ల ఈ సమస్య వస్తుందని జనాలు చెప్తున్నారు. రిజిస్ట్రేషన్ చేసిన తర్వాత సర్వర్ మురాయించడంతో వేలిముద్రలు వేయడానికి రోజంతా కార్యాలయంలోనే పడిగాపులు పడాల్సి వస్తుంది. ప్రభుత్వానికి డబ్బులు చెల్లించి మరి నానా కష్టాలు పడాల్సి వస్తుందని రిజిస్ట్రేషన్ దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సర్వర్ కష్టాలు తీర్చేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



## పవన్‌ను కలిసిన గడ్డంరాజు

**ప్రజాశక్తి-మచిలీపట్నంరూరల్ :** మచిలీపట్నం నియోజ కవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ బండి రామకష్ణ నివాసంలో బసచేసిన జనసేన పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ను జనసేన పార్టీ నగర అధ్యక్షులు గడ్డం రాజు గురువారం కలిశారు.ఈ సందర్భంగా జనసేన టీడీపీ పొత్తు నేపథ్యంలో మచిలీపట్నం నియోజకవర్గం జనసేనకు కేటాయించేలా పొత్తు కుదుర్చుకోవాలని, మచిలీపట్నం నియోజకవర్గం జనసేన పార్టీకి అనుకూలంగా ఉందని ఇంచార్జ్ బండి రామకష్ణ తన సేవలతో నియోజకవర్గ ప్రజల అభిమానాన్ని చూరగొన్నారన్నారు. ఆయన చేసిన సేవా కార్యక్రమాలను రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్‌కు వివరించినట్లు గడ్డంరాజు తెలిపారు. మచిలీపట్నం నియోజకవర్గం నుంచి రాష్ట్ర అధ్యక్షులు పవన్ కళ్యాణ్ పోటీ చేయాలనే తన ఆకాంక్షను పవన్ కళ్యాణ్ కు వెలిబుచ్చానని గడ్డంరాజు తెలిపారు. లేని పక్షంలో బండి రామకష్ణ అభ్యర్థిత్వాన్ని ఖరారు చేయాలని అన్నారు.

## పరుగుపందెంలో బంగారుపతకం

**ప్రజాశక్తి-బంటుమిల్లి :** బంటుమిల్లి గ్రామ సచివాలయంలో ఎనర్జీ అసిస్టెంట్ జేఎల్ఎం గ్రేడ్-2 గా పనిచేస్తున్న కేవి బాబు విద్యుత్ శాఖ తరపున వరంగల్లో జరిగిన 45వ ఆల్ ఇండియా ఎలక్ట్రిసిటీ స్పోర్ట్స్ లో పాల్గొని 4-400 మీటర్ల పరుగులు పందెంలో గోల్డ్ మెడల్ సాధించారు. ఈసందర్భంగా బాబుకు పలువురు శుభాకాంక్షలు తెలిపారు.

# మీడియా స్వేచ్ఛను హరించటం దుర్మార్గం



ఆందోళన చేస్తున్న యూనియన్ నాయకులు

**ప్రజాశక్తి-కలక్టరేట్(కృష్ణా) :** కేంద్ర ప్రభుత్వ నిఘా సంస్థలు తమ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ మీడియాపై దాడులకు తెగబడడాన్ని పలువురు ప్రజాతంత్రవాదులు తీవ్రంగా ఖండించారు. ఢిల్లీలో న్యూస్‌క్లిక్‌పై, జర్నలిస్టుల ఇళ్లపై ఢిల్లీ పోలీసులు జరిపిన దాడులను వ్యతిరేకిస్తూ ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (ఎపిడబ్ల్యు జెఎఫ్) కృష్ణాజిల్లా కమిటీ ఆధ్వర్యంలో మచిలీపట్నంలోని కలెక్టరేట్ ఎదుటనున్న గాంధీ విగ్రహం వద్ద గురువారం ప్లకార్డులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయీస్ మచిలీపట్నం డివిజన్ ప్రధాన కార్యదర్శి జి.కిశోర్‌కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగ బద్ధంగా కల్పించిన భావ ప్రకటనా స్వేచ్ఛగా విఘాతం కల్పించేలా కేంద్రప్రభుత్వ చర్యలు ఉన్నాయని విమర్శించారు. ఎపిడబ్ల్యుజెఎఫ్ కృష్ణాజిల్లా ప్రధాన కార్యదర్శి వై.శ్రీనివాసరావు, సిఐటియు కష్ణాజిల్లా కోశాధికారి బూర సుబ్రహ్మణ్యం, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ రాజేష్, పట్టణ పౌర సంక్షేమ సంఘం జిల్లా నాయకులు కొడాలి శర్మ, సిఐటియు మచిలీపట్నం మండల కార్యదర్శి జయరావు, ఎల్ఐసి ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు టి.చంద్రపాల్, కెవిపిఎస్ మచిలీపట్నం నగర అధ్యక్షులు ఎంఎ బెనర్జీ, బిఎస్ఎన్ఎల్ రిటైర్డ్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు ఎండి యూనస్, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు డి.రాంబాబు, కె.శ్రీను, కె.జాకబ్ పాల్గొన్నారు.

# సిపిఎం నాయకులు సాంబశివరావుకు ఘన నివాళి



నివాళులర్పిస్తున్న సిపిఎం కృష్ణాజిల్లా కార్యదర్శి వై. నరసింహారావు

**ప్రజాశక్తి-గన్నవరం :** సిపిఎం గన్నవరం సీనియర్ నాయకులు పి. సాంబశివరావు భౌతిక కాయానికి గురువారం అంతిమయాత్ర జరిగింది. తొలుత సిపిఎం జిల్లా కార్యదర్శి వై. నరసింహారావు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కళ్ళం వెంకటేశ్వరరావు, టీవీ లక్ష్మణ స్వామి, ఉంగుటూరు మండల పార్టీ కార్యదర్శి అజ్మీర వెంకటేశ్వ రరావు, సిఐటియు నాయకులు మహేష్, వైస్ ఎంపీపీ కొమ్మరాజు సుధీర్, గన్నవరం పట్టణ పార్టీ నాయకులు ఉదయ భాస్కరరావు, సర్దార్, ఎం నాగేశ్వరరావు, చిన్నా, యుటిఎఫ్ నాయకులు కర్ర వరప్రసాద్, మరీదు వరప్రసాద్, ప్రజాసంఘాల నాయకులు, ఆర్టీసీ కార్మికులు తదితరులు ఆయన భౌతికకాయంపై పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు.అనంతరం ప్రత్యేక వాహనములో అంతిమయాత్ర జరిగింది. స్మశాన వాటికలో దహన సంస్కారాలు నిర్వహించారు.

## ఉపాధ్యాయులకు అవార్డులు

**ప్రజాశక్తి-ఘంటసాల :** ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా అవనిగడ్డ నియోజకవర్గ స్థాయిలో గురువారం నిర్వహించిన ఉత్తమ ఉపాధ్యాయులకు ఇచ్చే పురస్కారాలకు గానూ ఘంటసాల మండలంలో పది మంది ఉపాధ్యాయులకు అవార్డులు దక్కాయి. అవనిగడ్డలో జరిగిన కార్యక్రమంలో ఎమ్మెల్యే సింహాద్రి రమేష్ బాబు చేతులమీదుగా ఉపాధ్యాయులు అవార్డులను అందు కున్నారు. ఘంటసాలలోని మహాత్మాగాంధీ జడ్పీ హైస్కూల్ కు చెందిన జొన్నలగడ్డ రామారావు (పిజిటి ఉపాధ్యాయులు), పూషడం ఎంపీపీఎస్ (ఎస్సీ) ఉపాధ్యాయురాలు బొప్పూడి రమ్య, చిలకలపూడి ఎంపిపిఎస్ ఉపాధ్యాయురాలు కొత్తపల్లి రత్నజ్యోతి, పాపవినాశనం ఎంపిపిఎస్ ఉపాధ్యాయురాలు గొరుముచ్చు రజనికుమారి, ఘంటసాలలోని సమైఖ్యత నగర్ ఎంపీపీఎస్ ఉపాధ్యాయురాలు దాసరి కరుణ, కొత్తపల్లి ఎంపీపీఎస్ ఉపాధ్యాయురాలు మండవ నందిని దేవి, కొడాలి జడ్పీ హైస్కూల్ హెచ్ఎం ఎం.మురళీకష్ణ, శ్రీకాకుళం జడ్పీ హైస్కూల్ హెచ్ఎం అను పల్లవి భువనేశ్వరి, లంకపల్లి జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు వి.వెంకట బ్రహ్మేంద్ర ప్రసాద్, చిట్టూరు జడ్పీ హైస్కూల్ ఉపాధ్యాయులు పేర్ని వీర వెంకట సత్యనారాయణలకు అవార్డులు లభించాయి. ఈ సందర్భంగా ఆయా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యాకుటుంబం, విద్యార్థులు అవార్డు గ్రహీతలకు అభినందనలు తెలిపారు.

## గౌతమ్ స్కూల్ విద్యార్థుల ప్రతిభ


**ప్రజాశక్తి-గుడివాడ :** ఇటివల జరిగిన మాథ్‌మెటిక్స్ జాతీయ టీచర్స్ అసోసియేషన్ నిర్వహించిన ఇండియన్ ఒలింపియాడ్ క్వాలిఫైర్ మాథ్‌మెటిక్స్ ఐఓక్యూఎం పోటి పరీక్షలో డా॥ కె.కె ఆర్ గౌతమ్ స్కూల్ 16 మంది విద్యార్థిని విద్యార్థులు విజయం సాధించినట్లు ఫ్యాక్ట్ ప్రిన్సిపల్ ఎం.రామిరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ నెల 29న జరగబోయే లెవల్ ఆర్ఎంఓకు 16 మంది ఎంపిక అయినట్లు తెలిపారు. ఇంతటి ఘనం విజయం సాధించిన విద్యార్థిని విద్యార్థులను అయన అభినందించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్స్ ఎం.సత్యారామ్, పి.ఎల్ ప్రసాద్, కె.జ్యోతి, బబ్రినా, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



అర్హత పొందిన విద్యార్థులకు అభినందిస్తున్న దృశ్యం

# విమానాశ్రయ నిర్వాసితులకు ఉచితంగా స్థలాల రిజిస్ట్రేషన్

**ప్రజాశక్తి-గన్నవరం :** గన్నవరం విమానాశ్రయ విస్తరణలో ఇళ్లు, స్థలాలు కోల్పోయిన నిర్వాసితులకు లో ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో ఇళ్ల స్థల రిజిస్ట్రేషన్ ఉచితంగా చేయడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుందని వైయస్సార్సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య తెలిపారు. గురువారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన ప్రభుత్వ ఉత్తర్వుల కాపీలను ప్రదర్శించారు. అనంతరం ఆయన మాట్లాడతూ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలు ఉచితంగా ఇళ్లస్థలాలు రిజిస్ట్రేషన్ చేయడం ద్వారా పేదలకు రూ.3.68 కోట్ల రూపాయలు లబ్ధి చేకూరుతోందన్నారు. ఒక్కో లబ్ధిదారుడికి 90 వేల రూపాయలు రాయితీ లభిస్తోందన్నారు. విమానాశ్రయ విస్తరణలో అల్లాపురం దావాజీగూడెం బుద్ధవరం గ్రామాల్లో 423 మంది పేదలు ఇళ్ల స్థలాలు పోగొట్టుకున్నారన్నారు. వారందరికీ ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీలో ఒక్కొక్కరికి ఐదు సెంట్లు చొప్పున ఇళ్ల స్థలం కేటాయిస్తూ గత ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందన్నారు. అందుకు అవసరమైన భూమిని చిన్న అవుటపల్లి పరిధిలో సేకరించి స్థలాన్ని పూర్తిస్థాయిలో మెరక చేసిందన్నారు.. రోడ్లు సిమెంట్ రోడ్లుగా అభివద్ధి చేయడంతో పాటు డ్రైనేజీలు, విద్యుత్ సదుపాయం, వాటర్ సదుపాయం కల్పించింది. ఆ తర్వాత రాష్ట్రంలో వైసిపి అధికారం లోకి రావడంతో విమానాశ్రయ నిర్వాసితులకు స్థలాలు అప్పగించడం ఆలస్యమైందని, ఎమ్మెల్యే వల్లభనేని వంశీ మోహన్ ప్రత్యేకంగా దష్టి పెట్టి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డితో పేదలకు న్యాయం చేయాలని విన్నవించా రన్నరు. స్థలాలను ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయించి ఇవ్వాలని కోరారు.ఈ నేపథ్యంలో గన్నవరం సబ్ రిజిస్టార్ ఆఫీసులో లబ్ధిదా రులందరికీ స్థలాలు ఉచితంగా రిజిస్ట్రేషన్ చేసే ప్రక్రియ చేపట్టారని, అయితే రిజిస్ట్రేషన్ శాఖ నుంచి ఉచిత రిజిస్ట్రేషన్ నిలుపుదల చేయాలని ఆదేశించారన్నారు.. ఉచిత రిజిస్ట్రేషన్ అంటే సుమారుగా మూడున్నర కోట్ల రూపాయలు రిజిస్ట్రేషన్ శాఖకు నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. దీంతో రిజిస్ట్రేషన్ కార్యాలయంలో పేదల స్థలాలకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ నెంబరు ఇవ్వకుండా తాత్కాలికంగా ఆగిపోయిందన్నారు. దీనిపై మళ్లీ వంశీ, సీఎంతో భేటీ అవ్వగా విమానాశ్రయ విస్తరణలో ఇల్లు కోల్పోయిన వారంతా ఎస్సీలు, బీసీలు, మైనార్టీలేనని చెప్పారు. అందరూ పేదలు కావడంతో వేలాది రూపాయలు చెల్లించి రిజిస్ట్రేషన్ చేయించుకుని పరిస్థితి లేదని అందువల్ల ఉచితంగా రిజిస్ట్రేషన్ చేయించి వారికి హక్కు కల్పిస్తే ప్రభుత్వానికి పేరు వస్తుందని వివరించారు. దీనిపై సానుకూలంగా స్పందించిన సీఎం జగన్ ఆర్ అండ్ ఆర్ లో ఇళ్ల స్థలాలు ఉచితం గా రిజిస్ట్రేషన్ చేయించి ఇవ్వాలని ఉత్తర్వులు విడుదల చేయించారన్నారు.



ఉత్తర్వులు చూపిస్తున్న తోట వెంకయ్య




ధర్నాలో మాట్లాడుతున్న ఎపియుడబ్ల్యుజె రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చందు జనార్ధన్, ఈ కార్యక్రమంలో మీడియా ప్రొఫెషనల్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి యేమినేని వెంకట రమణ, ఎపిడబ్ల్యుజెఎఫ్ పశ్చిమ అధ్యక్ష కార్యదర్శులు నరేంద్ర, ఉదయ ఫణికుమార్ తదితరులు

వార్త మెయిన్‌లో

**న్యూస్ క్లిక్‌పై దాడికి నిరసనగా జర్నలిస్టులు, ప్రజాతంత్రవాసులు ధర్నా**



## బడిఈడు పిల్లల నమోదును పూర్తి చేయాలి

### సచివాలయాల సందర్శనలో కలెక్టర్

**ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ :** జిల్లాలో బడిఈడు పిల్లల గ్రాస్ ఎన్రోల్‌మెంట్ రేషియో (జిఇఆర్) క్లస్టర్ వారి నమోదు నూరు శాతం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు అధికారులను ఆదేశించారు. గ్రాస్ ఎన్రోల్‌మెంట్ రేషియోలో భాగంగా గురువారం నగరంలోని ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియంలోని క్లంప్లస్‌లో గల 91, 92 సచివాలయాల్లో జరుగుతున్న బడిఈడు పిల్లల నమోదు ప్రక్రియను ఆయన పరిశీలించారు. ఈసందర్భంగా కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ జిల్లాలోని అన్ని మండలాల్లో ప్రాథమిక, ప్రాథమికోన్నత విద్యలో బడిఈడు పిల్లల నమోదును వాలంటీర్లు నూరు శాతం పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని 21 మండలాలలోని 10,668 క్లస్టర్లలో 3 లక్షల 16 వేల 072 మంది బడిఈడు పిల్లలను సర్వే చేపట్టాల్సి ఉండగా, 97 శాతం పూర్తి చేశారని తెలిపారు. జిల్లాలో ఇంకా 2,232 మంది బడిఈడు పిల్లల వివరాలను నమోదు చేయాల్సి ఉండగా, వీరిలో 1608 మంది నగర పరిధిలో ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ యుసిడి పివో శకుంతల, పాఠశాలల తనిఖీ అధికారి కుంబా రవికుమార్, డిప్యూటీ డిఇవో కె.విఎన్ రవికుమార్, ఉర్దూ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ సదాయితుల్లా తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి మంచి పౌరులను అందించాలి

(మొదటి పేజీ తరువాయి)

ఈ ట్రస్టు కార్యక్రమాలు ఎన్టీఆర్ జిల్లాలో చేయడం ఇదే ప్రథమమని పేర్కొన్నారు. విద్యా రంగానికి సేవ చేయటం, విజ్ఞానంతో కూడిన సమాజ స్థాపనకు తోడ్పడుతున్న ఉత్తమ ఉపాధ్యాయులను గుర్తించి ప్రోత్సహించడం తమ సంస్థ లక్ష్యాలన్నారు. మనదేశంలో విద్యారంగంపై ప్రభుత్వం పెడుతున్న ఖర్చును మరింత పెంచాలన్నారు. ప్రధానంగా పరిశోధన రంగంపై ఇతర దేశాలతో పోల్చుకుంటే మన దేశంలో పెడుతున్న ఖర్చు చాలా తక్కువన్నారు. ఈ అంశాన్ని పాలకులు గుర్తించి విద్యారంగంపై మరింత శ్రద్ధ చూపాలని కోరారు. అనంతరం పురస్కారాల ప్రదానం జరిగింది. విద్యా రంగ విశిష్ట సేవా పురస్కారాన్ని పొట్టి శ్రీరాములు చలువాది మల్లికార్జునరావు ఇంజినీరింగ్ కళాశాల అధ్యక్షులు చలువాది మల్లికార్జునరావుకు ప్రదానం చేశారు. ఎస్ఆర్ఆర్ అండ్ సివిఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.భాగ్యలక్ష్మి, కెబిఎన్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణ రావు సహా వివిధ ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల్లో విద్యాబోధన చేస్తున్న 41 మంది ఉపాధ్యాయునీ ఉపాధ్యాయులను కలెక్టర్ ఢిల్లీరావు చేతుల మీదుగా సత్కరించారు. ఈ సభకు యుటిఎఫ్ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు కే శ్రీనివాసరావు అధ్యక్షత వహించగా, జిల్లా ప్రధాన కార్యదర్శి ఇ.సుందరయ్య స్వాగతం పలికారు. ఎంబివికె బాధ్యులు పి.మురళీ కష్ణ, యుటిఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు, యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్పీ మనోహర్ కుమార్, ప్రముఖ విద్యావేత్త గుమ్మా సాంబశివరావు, గోళ్లనారాయణరావు తదితరులతో సహా పలువురు విద్యావేత్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ముందుగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కృతి కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

## 'పశ్చిమం'లో సిఎం హామీల అమలుకు చర్యలు : కలెక్టర్

**ప్రజాశక్తి - విజయవాడ :** విజయవాడ పశ్చిమ నియోజకవర్గ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ నియోజకవర్గ సమస్యల పరిష్కారంపై నగరంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో గురువారం కలెక్టర్ డిల్లీరావు, శాసనసభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గానికి సంబంధించి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామిలను వెంటనే అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ముఖ్యంగా వరద ముంపు నుండి రక్షణ కల్పించేందుకు ప్రకాశం బ్యారేజ్ ఎగువ ప్రాంతాన రిటైనింగ్ వాల్ నిర్మించేందుకు 7 కోట్ల 3 లక్షల 50 వేలు, రెల్లి కులస్తులకు కమ్యూనిటీ హాల్ నిర్మించేందుకు రూ.50 లక్షలు, మోతి మసీద్ షాదీఖానా నిర్మాణానికి కోటి రూపాయలు, హజరత్ సయ్యద్ అలీ దర్గా అభివృద్ధికి కోటి రూపాయలు, విద్యాధరపురం షాదీఖానా పున:నిర్మాణానికి 91 లక్షల 30 వేలు, మీనార్ మసీద్ అభివృద్ధికి రూ.27 లక్షలు, నూర్ మసీద్ ప్రాంగణంలో మదరసా భవనం నిర్మాణానికి 31 లక్షల 80 వేలు అంచనాను రూపొందించినట్లు చెప్పారు. ఆయా పనులను త్వరితగిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎంఎల్ఎ వెలంపల్లి మాట్లాడుతూ దళిత వర్గాలకు చెందిన వారు మతిచెందిన సమయంలో భౌతిక కాయాలకు ఖననం చేసేందుకు ఇబ్బందులు పడుతున్నారని, దళిత శ్మశాన వాటికకు అనువైన స్థలాన్ని కేటాయించాలని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. దీనితోపాటు కాపులకు సంక్షేమ భవనం నిర్మాణానికి స్థలం కేటాయించి సిఎం ఇచ్చిన హామీలను అచరణలోకి తీసుకురావాలని కోరారు. ఈసమావేశలో జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, సబ్ కలెక్టర్ అదితి సింగ్ పాల్గొన్నారు.



## విఎంసి నూతన భవనం పరిశీలన

**ప్రజాశక్తి - విజయవాడ :** నగర పాలక సంస్థ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ గురువారం విఎంసి ప్రధాన కార్యాలయ ఆవరణలో నిర్మిస్తున్న నూతన భవనాన్ని పరిశీలించారు. అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ వెంకటేశ్వర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## 'ఆడుదాం ఆంధ్ర' క్రీడలను సంబరంగా నిర్వహించండి

### కిట్ల పంపిణీలో కలెక్టర్ డిల్లీరావు

**ప్రజాశక్తి - విజయవాడ :** నవంబర్ 15 నుండి నిర్వహించనున్న 'ఆడుదాం ఆంధ్ర'లో క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, ఇందుకుగాను క్రీడాకారులను ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు క్రీడా ప్రాధికారిత సంస్థ అధికారులను ఆదేశించారు. 'ఆడుదాం ఆంధ్ర' క్రీడల నిర్వహణకు ప్రభుత్వం పంపిణీ చేసిన స్పోర్ట్స్ కిట్లను గురువారం ఆయన పరిశీలించి క్రీడా ప్రాధికారిత సంస్థ అధికారులకు అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ స్థాయి నుండి యువతలో క్రీడా స్ఫూర్తిని వెలికితీసి జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడే విధంగా తీర్చిదిద్దేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఆడుదాం ఆంధ్ర క్రీడా సంబరాలను నిర్వహిస్తోందన్నారు. జిల్లాలో నవంబర్ 15 నుండి డిసెంబర్ 21వ తేదీ వరకు నిర్వహించే ఈ క్రీడలలో అధిక సంఖ్యలో క్రీడాకారులు పాల్గొనేలా ప్రోత్సహించాలన్నారు. ఐదు క్రీడా అంశాలైన క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, కబాడీ, ఖో-ఖో విభాగాలలో పోటీలకు సంబంధించి క్రీడా పరికరాలను ప్రభుత్వం పంపిణీ చేసినట్లు చెప్పారు. దీనిలో బేసిక్ విభాగానికి సంబంధించి పురుషులకు ఒక కిట్, మహిళలకు ఒక కిట్‌ను, ప్రొఫెషనల్ విభాగానికి సంబంధించి పురుషులకు ఒక కిట్, మహిళలకు ఒక కిట్‌ను



అందజేస్తారని తెలిపారు. టెన్ని కాయిట్ రింగ్స్, వాలీబాల్స్, నెట్లు, బ్యాట్మెంటన్ నెట్లు, షటిల్ కాక్స్, కబడ్డీ క్రీడాకారులకు నీ కాప్స్, ఖోఖో క్రీడాకారులకు యాంకిల్స్, క్రికెట్ బేసిక్ క్రీడాకారులకు బ్యాట్లు, హార్డ్ టెన్నిస్ బాల్స్, స్టంప్స్, వికెట్ కీపింగ్ గ్లౌజులు ప్రొఫెషనల్ విభాగానికి బ్యాట్లు, బ్యాటింగ్ పాట్స్, బ్యాటింగ్ గ్లౌజూలు, హెల్మెట్, ట్రై ప్యాడ్, చెస్ట్ ప్యాడ్, ఎల్ బో ప్యాడ్ లు, అబ్ డొమినల్ గాడ్స్, వికెట్ కీపింగ్ గ్లౌజులు, ప్యాడ్లు, లెదర్ బాల్స్‌ను పంపిణీ చేసినట్లు చెప్పారు. గ్రామ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో క్రికెట్, బ్యాడ్మింటన్, వాలీబాల్, ఖో-ఖో, కబడ్డీ క్రీడలను సంబరంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమాలకు ప్రజాప్రతినిధులను ఆహ్వానించి విజయవంతం చేసేందుకు కషి చేయాలని కలెక్టర్ కోరారు. క్రీడా పరికరాల పంపిణీలో జాయింట్ కలెక్టర్ డా. పి.సంపత్ కుమార్, శాప్ సిఇవో శ్రీనివాసరావు, చీఫ్ కోచ్ అజీజు పాల్గొన్నారు.

## 12లోపు నీతి ఆయోగ్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం

**ప్రజాశక్తి - విజయవాడ :** ఆస్పిరేషనల్ బ్లాక్ ఫెలో (నీతి ఆయోగ్)ల పోస్టుల భర్తీకి ఈనెల 12వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ ఎస్ డిల్లీరావు ఒక ప్రకటనలో కోరారు. జిల్లా ఆర్థ గణాంక అధికారి వారి ఆధ్వర్యంలో పెనుగంచిప్రోలు, ఇబ్రహీంపట్నం మండలాల్లో ఆస్పిరేషనల్ బ్లాక్ ఫెలో పనిచేసేందుకు తాత్కాలిక ప్రాతిపదికన రెండు పోస్టుల భర్తీ చేయనున్నట్లు తెలిపారు. పిజి అర్హతతో డేటా అనాలసిస్, ప్రెజెంటేషన్ స్కిల్, సోషల్‌మీడియా తదితరాలపై పరిజ్ఞానం కలిగి ఉండాలన్నారు. నెలకు రూ.55 వేల వరకు స్టైఫండ్ చెల్లిస్తామని తెలిపారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను వ్యక్తిగతంగా డిస్ట్రిక్ట్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ కార్యాలయం, కలెక్టరేట్ కంపౌండ్ ఎన్‌టిఆర్ జిల్లా చిరునామాలో అందజేయాలని కోరారు. ఇతర వివరాలకు ntr.ap.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించవచ్చని కలెక్టర్ పేర్కొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు సత్వర చర్యలు : కలెక్టర్

**ప్రజాశక్తి - విజయవాడ :** పోలీస్, మున్సిపల్, ట్రాన్స్‌పోర్ట్, నేషనల్ హైవే, ఆర్అండ్‌బి అధికారులతో ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేసి రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు ఆదేశించారు. గతంలో ప్రమాద ప్రాంతాలుగా గుర్తించిన బ్లాక్ స్పాట్లను కమిటీ క్షుణ్ణంగా పరిశీలించి 15 రోజుల్లో ప్రమాదాలకు గల కారణాలు, నివారణకు చేపట్టిన చర్యలపై నివేదికను సమర్పించాలన్నారు. నగరంలో రోడ్ల వెంట అక్రమ ఆక్రమణలు తొలగించి ట్రాఫిక్ ఇబ్బందులు, ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణ, ట్రాఫిక్ నియంత్రణపై గురువారం కలెక్టర్ నగరంలోని తన విడిది కార్యాలయంలో పోలీస్, మున్సిపల్, ట్రాన్స్ పోర్ట్, నేషనల్ హైవే, ఆర్అండ్‌బి అధికారులతో ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఎప్పటికప్పుడు రోడ్డు భద్రతా సమావేశాలను నిర్వహించి ప్రమాదాల నివారణ చర్యలు చేపట్టినప్పటికీ తరచూ ప్రమాదాలు జరుగుతున్నట్లు నివేదికలు అందుతున్నాయన్నారు. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో 29, జాతీయ రహదారి పరిధిలో 55, ఆర్అండ్‌బి పరిధిలోని 5 ప్రాంతాలతో కలిపి మొత్తం 89 ప్రాంతాలతోపాటు గ్రామీణ ప్రాంతాల్లో మరో 22 చోట్ల తరచూ ప్రమాదాలు ప్రాంతాలను 'బ్లాక్ స్పాట్లు'గా గుర్తించినట్లు చెప్పారు. ప్రమాదాలను నివారించేందుకు బ్లాక్ స్పాట్లను పునః పరిశీలించి తగిన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈసమావేశంలో జాయింట్ కలెక్టర్ డా. పి. సంపత్ కుమార్, సబ్ కలెక్టర్ అదితి సింగ్, మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, డిసిపి ఎం. సత్తిబాబు, అడిషనల్ సిపి డి. ప్రసాద్, 2 ట్రాఫిక్ ఎసిపి జెవి. నారాయణ, డిటిసి ఎం. పురేంద్ర, నేషనల్ హైవే పిడి డివి. నారాయణ, ఆర్ అండ్ బి ఇఇ ఎన్. కష్ణానాయక్, విఎంసి అడిషనల్ కమీషనర్ సత్యవతి, చీఫ్ టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ జివిజీఎస్వీ ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## 7, 8 తేదీల్లో డిజిటల్ పెయింటింగ్ ఎగ్జిబిషన్

**ప్రజాశక్తి - విజయవాడ :** ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్, జాషువా సాంస్కతిక వేదిక సంయుక్త ఆధ్వర్యంలో ఈనెల 7, 8 తేదీల్లో విజయవాడలో డిజిటల్ ఎగ్జిబిషన్ నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. విజయవాడ బాలోత్సవ భవన్లో గురువారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో నిర్వాహకులు మాట్లాడుతూ హైదరాబాద్‌కు చెందిన ప్రముఖ ఆర్టిస్ట్ అనుపోజు జయశ్రీ ప్రభాకర్‌చే 'శ్రీప్రభాతాలు' పేరుతో రాఘవయ్య పార్క్ సమీపంలోని బాలోత్సవ్ భవన్ మొదటి అంతస్తులో జరిగే ఈ ఎగ్జిబిషన్‌ను ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్, మెజిస్ట్రేట్ ఎస్.డిల్లీరావు శనివారం ఉదయం 10.30 గంటలకు ప్రారంభిస్తారని పేర్కొన్నారు. ప్రవేశం ఉచితమని, కళాకారులు, కళాభిమానులు, కళాపోషకులు సందర్శించవచ్చని, అలాగే నచ్చిన పెయింటింగ్‌ను కొనుగోలు చేయొచ్చని తెలిపారు. 8వ తేదీ ఉదయం 10 నుంచి సాయంత్రం 6 గంటల వరకు ఎగ్జిబిషన్ ఉంటుందని వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా మధ్యాహ్నం 2 గంటలకు ప్రముఖ డిజిటల్ ఆర్టిస్ట్ అనుపోజు జయశ్రీ ప్రభాకర్‌చే డిజిటల్ పెయింటింగ్స్ ఎలా చేయాలనే అంశంపై ప్రత్యేక అవగాహన సదస్సు ఉంటుందని తెలిపారు. అనంతరం డిజిటల్ పెయింటింగ్ కాంటెస్ట్‌లో గెలుపొందిన విజేతలకు



ప్రసంశా పత్రాలు, జ్ఞాపికలు ప్రదానం చేయనున్నట్లు తెలిపారు. ఈకార్యక్రమానికి టాలీవుడ్ హీరోయిన్ మసూద మూవీ ఫ్రేమ్ మిస్ భాందవి శ్రీధర్ ప్రత్యేక అతిథిగా హాజరవుతున్నారని, అలాగే హైదరాబాద్, విజయవాడ నగర ప్రముఖులు పలువురు అతిథులుగా పాల్గొంటారని తెలిపారు. మీడియా సమావేశంలో ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ కన్వీనర్ సునీల్ కుమార్ అనుమకొండ, కో కన్వీనర్ గిరిధర్ అరసవల్లి, కార్యక్రమ నిర్వాహకుడు స్ఫూర్తి శ్రీనివాస్, ఫోరం ఫర్ ఆర్టిస్ట్స్ మహిళా విభాగం సభ్యురాలు సంధ్యారాణి, జాషువా సాంస్కతిక వేదిక ప్రధాన కార్యదర్శి గుండు నారాయణ రావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పోస్టర్‌ను ఆవిష్కరించారు.

# 23వ రోజుకు రిలే దీక్షలు


గుడివాడలో...

**ప్రజాశక్తి-గుడివాడ :** మాజీ ముఖ్యమంత్రి ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా మాజీ ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం 23వ రోజుకు చేరాయి. తెలుగు మహిళలు చేస్తున్న దీక్షలను టిడిపి పట్టణ, రూరల్, నందివాడ మండల అధ్యక్షులు దింట్యాల రాంబాబు, వాసే మురళీ, దానేటి సన్యాసిరావు, సర్పంచ్ కాకరాల సురేష్‌లు ప్రారంభించారు. నాయకలు కంచర్ల సుధాకార్, మజ్జాడ నాగరాజు, తెలుగు మహిళ రాష్ట్ర నాయకురాలు సాయిన పుష్పవతి, పట్టణా అధ్యక్షా కారదర్శులు యార్లగడ్డ సుధారాణి, గోర్ల శ్రీలక్ష్మీ, నాయకలు కొల్లి రమ్య పాల్గొన్నారు. **ప్రజాశక్తి-అవనిగడ్డ :** మాజీ ఉప సభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రిలే దీక్షలు 23వ రోజుకు చేరుకున్నాయి. గురువారం దీక్షలలో కోడూరు మండలానికి చెందిన టిడిపి నాయకులు కార్యకర్తలు దీక్షలో పాల్గొన్నారు. కోడూరు మండల పార్టీ అధ్యక్షులు బం డే శ్రీనివాసరావు ఎన్టీఆర్ విగ్రహానికి పూలదండలు వేసి దీక్షలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోపనాతి సత్యనారాయణ, తోట రాంబాబు, దేవనబోయిన వెంకటేశ్వరరావు, మింగు శివయ్య, మహమ్మద్ లతీఫ్, భాస్కరరావు, బచ్చు రాంబాబు తదితరులు పాల్గొన్నారు. ఈ దీక్షలకు అవనగడ్డ గోపికష్ణ రెసిడెన్సి అధినేత పర్చూరు దుర్గాప్రసాద్ దీక్షలో పాల్గొని సంఘీభావం తెలిపారు.

**చంద్రబాబు అరెస్టుకు నిరసనగా ఆమరణ నిరాహార దీక్ష**

మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అరెస్టుకు నిరసనగా ఆయనను తక్ష ణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ ఆనగడ్డ పంచాయతీ పరిధిలోని సీసాయిలంక వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం ఎదుట న్యాయవాది టిడిపి మండల పార్టీ ప్రధాన కార్యదర్శి కర్ర సుధాకర్ ఆమరణ దీక్షకు పూనుకున్నారు. గురువారం ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూలదండలు వేసి అనంతరం దీక్ష కొనసాగించారు. వీరికి పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు మండలి వెంకట్రాం, పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కొల్లూరు వెంకటేశ్వరరావు, చల్లపల్లి సర్పంచ్ పైడిపాముల కష్ణకుమారి, పార్టీ నాయకులు బం డే రాఘవ, జనసేన మండల పార్టీ అధ్యక్షులు గుడివాకు శేషుబాబు, తెలుగు యువత అధ్యక్షులు మేడికొండ విజయ్, పైడిపాముల రాజేంద్రప్రసాద్ తదితరులు సుధాకర్ కు సంఘీభావం తెలిపారు.

**టీడీపీ నాయకులకు నోటీసులు**

**ప్రజాశక్తి-ఉయ్యూరు :** అక్రమకేసులో అరెస్టుచేసి రిమాండ్లో ఉన్న టీడీపీ అధినేత నారాచంద్రబాబుకు సంఘీభావం తెలపాలన్న ఎమ్మెల్యే నందమూరి బాలకష్ణ పిలుపుమేర కు రాజమ హేంద్రవరం తరలివెళ్లేందుకు సిద్ధమవుతున్న తెలుగుదేశం శ్రేణులకు పోలీసులు నో టీసులు జారీ చేశారు. సెక్షన్ 144, సెక్షన్ 30 పోలీసు చట్టం అమలులో ఉన్నందున ఎలాంటి రాస్తారోఖోలు, ధర్నాలు, ర్యాలీలు, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే ఎలా టి చర్యలకు పాల్పడిన యెడల చట్టపరమైన చర్యలు తీసుకుంటామహి తెలియజేస్తూ . రాజమహేంద్రవరం వెళ్లకుండా నోటీసులు అందజేశారు. పొలం చూసుకోవడానికి కూడా వెళ్ల నీయకుండా పార్టీ మండల అధ్యక్షుడు యెనిగళ్ల కుటుంబరావును పోలీసులు గహనిర్బంధం చేయగా రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షుడు మీర్జామాజేద్ రాజా, పార్టీ నాయకులు గుర్నాధం, అంజిబాబు, చిరంజీవితో పాటు పలువురికి పోలీసులు నోటీసు లు ఇచ్చి గహనిర్బంధం చేశారు. **ప్రజాశక్తి హనుమాన్‌జంక్షన్ :** వైసీపీ ప్రభుత్వం ఎంతగా నిర్బంధించినా అక్రమ కేసులతో వేధించినా భయపడేది లేదని తమ అధినేతకు అండగా నిలిచేందుకు దేనికైన సిద్ధమని ఆళ్ళ వెంకట గోపాల కష్ణారావు అన్నారు. టీడీపీ అధినేత, మాజీ ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా గత అర్ధరాత్రి హిందూపూర్ ఎమ్మెల్యే నందమూరి బాలకష్ణ ఆధ్వర్యంలో రాజమండ్రి సెంట్రల్ జైలు వద్ద మహా ధర్నా చేయుటకు పిలుపునివ్వగా, వీరవల్లి పోలీసులు సీనియర్ తెలుగుదేశం పార్టీ నేత, సాగునీటి వినియోగదారుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు ఆళ్ళ వెంకట గోపాల కష్ణారావుకు బాపులపాడు మండలం రంగన్నగూడెం గ్రామంలో ఆయన స్వగహంలో నోటీసులు ఇచ్చి గహ నిర్బంధం చేశారు. ఈ సర్బంధంగా ఆళ్ళ గురువారం స్వగహం లో మాట్లాడారు. గతంలో 1975లో దేశంలో ఏర్పడిన ఎమర్జెన్సీ అనంతరం జగన్మోహన రెడ్డి అధికారంలోకి వచ్చిన తరువాత రాష్ట్రంలో అప్రకటిత ఎమర్జెన్సీ నడుస్తుందన్నారు. అక్రమ గహ నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేరని పేర్కొన్నారు.



అవనిగడ్డలో...

## ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు

**ప్రజాశక్తి-అవనిగడ్డ :** అవనిగడ్డ లోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో గ్రంథాలయ విభాగపు అధిపతి కే విశ్వేశ్వం రావు ఆధ్వర్యంలో అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. ఉమారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్ర పోషించారు. విద్యార్థులు తమ తమ అధ్యాపకులను అనుసరిస్తూ తమలోని నైపుణ్యాలను ప్రదర్శించారు. దీనితో ప్రిన్సిపాల్ అధ్యాపకులు విద్యార్థులను అభినందించారు. అదే విధంగా మహిళా సాధికారత విభాగం కన్వీనర్ రత్నకుమారి ఆధ్వర్యంలో మహిళా ఆర్థిక స్వలంపన హంసపై అతిథి ఉపన్యాసం ఏర్పాటు చేశారు. ప్రిన్సిపాల్ ఉమారాణి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో విజయ వాడకు చెందిన ఎస్ఆర్ఆర్ఎంసివి ఆర్ కళాశాల తెలుగు అధ్యాపకురాలు డాక్టర్ కేవీ శాంతికుమారి ముఖ్యఅతిథిగా పాల్గొని మహిళలకు ఆర్థిక స్వాతంత్ర స్థితిగతులు గురించి వివరించారు.

## కరాటే పోటీల్లో శ్రీచైతన్య విద్యార్థుల ప్రతిభ



**ప్రజాశక్తి హనుమాన్‌జంక్షన్ :** బాపులపాడు మండలం కేంద్రమైన స్థానిక హనుమాన్ జంక్షన్లో శ్రీచైతన్య విద్యార్థులు కరాటే పోటీల్లో తమ ప్రతిభను కనబరిచారు. ఏలూరులో జరిగిన రాష్ట్రస్థాయి కరాటే పోటీల్లో హనుమాన్ జంక్షన్ శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు విజయకేతనం ఎగురవేశారు. ఏలూరులోని అల్లూరి సీతారామరాజు స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ షోటోఖాన్ కరాటే ఆర్గనైజేషన్ వారు ఈ పోటీలను నిర్వహించారు. ఈ పోటీలలో పాల్గొని ఉత్తమ ప్రతిభ చూపారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి. రాజేష్ తెలిపారు. విజేతలకు సన్మాన సభ ఏర్పాటు చేసి వారిని అభినందించారు.ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులు బహుమతులను సాధించారు. హరినాథ్, అచ్యుత్ బంగారు పతకాలను, కీర్తిక, జ్యోష్ణ, రోషిణి విద్యార్థులు కాస్య పతకాలను, చైత్రిక రజిత పతకాన్ని గెలుచుకున్నారు. విద్యార్థులను కరాటేలో శిక్షణ ఇచ్చిన కోచ్ శ్రీనివాసరావును ప్రిన్సిపాల్ అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డీన్ రహీమ్, సి.బ్యాచ్ ఇన్చార్జి మురళీకష్ణ, పాఠశాల రీజనల్ ఇన్చార్జి పార్థసారథి,జోనల్ కోఆర్డినేటర్ ఉదయ భాస్కర్, ప్రైమరీ ఇన్చార్జి చిన్నరంగ, ప్రీప్రైమరీ ఇన్చార్జి రత్న, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కలెక్టరేట్ ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దాలి : కలెక్టర్

**ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) :** కలెక్టర్ కార్యాలయ ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళిక బద్ధంగా తగిన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ పి రాజాబాబు అధికారులను ఆదేశించారు.గురువారం జిల్లా కలెక్టర్ నగరంలోని వారి చాంబర్లో డిఆర్ఓ పి. వెంకట రమణతో కలిసి వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో కలెక్టరేట్ సుందరీకరణ పై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గతంలో జిల్లా కేంద్రం మచిలీపట్నం అయినప్పటికీ పెద్దగా పట్టించుకునేవారు కాదని, కొత్త జిల్లాలు ఏర్పడిన తర్వాత జిల్లా కలెక్టర్ కార్యాలయానికి ప్రాముఖ్యత సంతరించుకుందన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం ఉన్న కలెక్టరేట్ ప్రాంగణాన్ని సుందరంగా తీర్చిదిద్దవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. కలెక్టరేట్ లోకి అడుగుపెడితే ఒక మంచి భావన కలిగే


మాట్లాడుతున్న కలెక్టర్ పి.రాజాబాబు

విధంగా పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా ఒక ప్రణాళిక సిద్ధం చేయాలన్నారు. ఇందుకోసం కలెక్టరేట్లో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించాలన్నారు. వర్షం పడితే గుంటల్లో, తగ్గు ప్రాంతాల్లో నీళ్లు నిలిచి ఇబ్బందికరంగా ఉందని ఆ ప్రాంతాల్లో నీరు నిలువ ఉండకుండా మట్టితో పూడ్చి వేయాలన్నారు. కలెక్టరేట్లో కురిసే వర్షపు నీరు సరైన మార్గంలో ప్రవహించి బయటకు వెళ్లే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. ప్రతి కార్యాలయానికి వెళ్లేందుకు సరైన అంతర్గత రహదారులను ఏర్పాటు చేయాలన్నారు. కలెక్టరేట్ లోని ఆస్తులన్నీ భద్రంగా ఉండాలంటే చుట్టూ ప్రహరీ అన్ని విధాలా పటిష్టంగా బాగుండాలన్నారు. ప్రధాన ప్రవేశ మార్గం వద్ద ఒక హోంగార్డును నియమించి కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేయాలన్నారు. కలెక్టరేట్ సుందరీకరణలో భాగంగా పచ్చని తోట, వచ్చిన ప్రజలు కూర్చోవడానికి సౌకర్యంగా బల్లలు, సరైన పార్కింగ్ ప్రదేశాలు, విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. కలెక్టరేట్లో ఒక కాన్ఫరెన్స్ హాలు నిర్మించేందుకు ప్రణాళికను రూపొందించాలన్నారు. ఈ సమావేశంలో డిపిఓ నాగేశ్వర్ నాయక్, డ్వామా పిడి జీవి సూర్యనారాయణ ముడా విసి రాజ్యలక్ష్మి, ఉద్యాన అధికారి జ్యోతి, డిటిసి సీతాపతి రావు, ఆర్ అండ్ బి ఇంజనీర్ శ్రీనివాసరావు, మున్సిపల్ కమిషనర్ చంద్రయ్య, గిరిజన సంక్షేమ అధికారి ఫణి ధూర్జటి, డీఎల్డీవో సుబ్బారావు, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసు తదితర అధికారులు పాల్గొన్నారు.

## సభ్యత్వ నమోదులో మానవత సంస్థ అగ్రగామి

**ప్రజాశక్తి హనుమాన్ జంక్షన్ :** మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ హనుమాన్ జంక్షన్ శాఖ రాష్ట్రంలో అత్యధికంగా సభ్యత్వాలు నమోదు చేయించి చరిత్ర సష్టించటం అభినందనీయమని ఆ సంస్థ వ్యవస్థాపకులు రామచంద్రారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.గురువారం విడుదల చేసిన ఓ ప్రకటనలో పేర్కొంటూ జాతీయ ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత ,సేవాసత్పరుడు మారుబోయిన కోటేశ్వరరావు నేతత్వంలో మానవత హనుమాన్ జంక్షన్ శాఖ సమా జానికి ఎంతో ఆదర్శంగా నిలుస్తుందని ఆయన ప్రశంసించారు. హనుమాన్ జంక్షన్ శాఖలో 2000 మంది సభ్యత్వం సాధించటం, ప్రత్యేకించి మారుబోయిన కోటేశ్వరరావు స్వయంగా 900 మంది సభ్యులను చేర్పించడం చిరస్థాయిగా నిలిచి ఉంటుందని అన్నారు. మంచి వ్యక్తులందరిని ఓ సమూహంగా ఏర్పరచి తద్వారా సమాజంలో మార్పు సాధించేందుకు కషి చేయటమే మానవత స్వచ్ఛంధ సేవా సంస్థ లక్ష్యమని రామచంద్రారెడ్డి తెలిపారు. సభ్యత్వాల నమోదు సేవా కార్యక్రమాల నిర్వహణలో హనుమాన్ జంక్షన్ శాఖ రాష్ట్రంలోని ఇతర జిల్లాల మానవత యూనిట్లకు ఎంతో ఆదర్శంగా నిలిచిందన్నారు. నిరంతరం ఇతరులకు మేలు చేయాలని పరితపించే మారుబోయిన కోటేశ్వరరావు గొప్ప వ్యక్తిత్వం కలిగిన మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.

## ముగిసిన శిక్షణా తరగతులు

**ప్రజాశక్తి-గుడ్లవల్లేరు :** స్థానిక ఏఏఎన్ఎంఅండ్ విబిఎస్ఆర్ఎస్ హై స్కూల్‌లో ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం, మూడు రోజుల చేతివాత శిక్షణా తరగతుల ముగింపు ఉత్సవాల కార్యక్రమంలో గుడ్లవల్లేరు ఎంపీడీఓ దారపు శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఉపాధ్యాయులను గౌరవించి, వారి సంక్షేమాన్ని పరిరక్షించినప్పుడే ఉత్తమ పౌరులుగా విద్యార్థులు తయారవుతారని చెప్పారు. గుడ్లవల్లేరు పాలిటెక్నిక్ కాలేజీ మాజీ ప్రిన్సిపాల్, ప్రస్తుత ఎగ్జిక్యూటివ్ మెంటార్ ఎస్.ఎస్.ఎస్.వి. రామాంజనేయులు విశిష్ట అతిథిగా హాజరై ప్రసంగిస్తూ ప్రపంచ స్థాయి ప్రతిభ కలిగిన విద్యార్థులను తీర్చిదిద్దటమే నేటి అధ్యాపకుల బహత్తర బాధ్యత అని వివరించారు. హైదరాబాద్ నేషనల్ హాండ్ రైటింగ్ అజాడెమీ డైరెక్టర్ వై.మల్లికార్జునరావు, స్కూల్ డైరెక్టర్ ఎన్.శ్రీనివాస మూర్తి, హెడ్మాస్టర్ జి.మురళీకష్ణ ఇతర అధ్యాపక బందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## వంతెన నిర్మాణం ఎప్పుడో...?



**పెనమలూరు :** యనమల కుదురు లాకులు వద్ద ట్రాఫిక్‌తో అల్లాడుతున్న ప్రజలు విముక్తి ఎప్పుడా అని ప్రశ్నిస్తున్నారు. దశాబ్దాలు అవుతున్న ట్రాఫిక్ నుంచి విముక్తి కలిగించరా అంటూ వాపోతున్నారు. వంతెన నిర్మాణం చేపడతామని స్థానిక ఎమ్మెల్యే పార్థసారధి ఎన్నోసార్లు వాగ్దానాలు చేసిన ప్పటికీ కాలం వెల్లదీయడమే తప్ప ఆచరణలో చూపించడంలేదని పలువురు అంటున్నారు. 2011లో నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వేసిన శిలాఫలకం శిథిలమ వుతుందేగానీ వంతెన నిర్మాణం మాత్రం చేపట్టడంలేదని అంటున్నారు.గతంతో పోలిస్తే జనాభా పెరిగిన దృష్ట్యా వంతెన సరిపోక, శిథిలావస్థకు చేయడంతోపాటు ట్రాఫిక్ సమస్య ఎక్కువుగా ఉంటోందని అంటున్నారు. ఇప్పటికైనా ఎంఎల్ఎ ప్రభుత్వంతో చర్చించి వంతెన నిర్మాణం పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఐక్య వేదిక ఆధ్వర్యంలో కోరారు.



# ఐదుగురి ప్రాణాలను కాపాడిన 'అంకుర'

## నెలలు నిండకుండానే పుట్టిన శిశువులకు సకాలంలో చికిత్స

**ప్రజాశక్తి-విజయవాడ అర్బన్**

సంక్లిష్టతలతో జన్మించిన నవజాత శిశువులకు అంకుర హాస్పిటల్‌లోని నిపుణులైన వైద్యుల బృందం, అత్యాధునిక మౌలిక సదుపాయాలు నూతనత్వాన్ని ప్రసాదించాయి. స్త్రీ, శిశు ఆరోగ్యంలో ప్రత్యేక సేవలందించే ప్రముఖ ఆరోగ్య సంరక్షణ సంస్థ అంకుర ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ కవలలతో సహా ఐదుగురు నెలలు నిండకుండానే జన్మించిన శిశువులకు విజయవంతంగా చికిత్స అందించి వారికి పునర్జీవం కల్పించింది. ఈ సందర్భంగా అంకుర హాస్పిటల్ మెడికల్ డైరెక్టర్ డాక్టర్ టి.వి.విజయ్‌కుమార్ మాట్లాడుతూ నెలలు నిండకుండానే జన్మించిన శిశువులకు ఎదురయ్యే ప్రత్యేక సవాళ్లను నిర్వహించడానికి అత్యాధునిక సౌకర్యాలను ఉపయోగించడంలో శిక్షణ పొందిన అనుభవజ్ఞులైన వైద్యుల బందం తమ సొంతమని తెలిపారు. నెలలు నిండకుండానే జన్మించిన నలుగురు శిశువులు, కవలల ప్రాణాలను కాపాడటం తమ ఆసుపత్రి వైద్య బృందం నైపుణ్యానికి, ఆసుపత్రిలో అందుబాటులో ఉన్న అధునాతన సాంకేతికతకు నిదర్శనం అన్నారు. అంకుర హాస్పిటల్ ఫర్ ఉమెన్ అండ్ చిల్డ్రన్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కష్ణ ప్రసాద్‌రావు వున్నం మాట్లాడుతూ క్లిష్టమైన కేసులను విజయవంతంగా చేధించడంలో తమ వైద్య బృందం అంకితభావం, నైపుణ్యానికి నిదర్శనం అన్నారు. అన్ని కేంద్రాల్లో లెవెల్- 3 ఎన్ఐసియు, పిఐ, సియు వంటి అత్యాధునిక సదుపాయాలతో రోగులకు అగ్రశ్రేణి ఆరోగ్య సంరక్షణ అందించడం పట్ల అంకుర హాస్పిటల్ విశ్వసనీయతను ఈ కేసులు ఉదాహరణ అన్నారు. ఈ సందర్భంగా శిశువుల తల్లిదండ్రులు ఆసుపత్రి వైద్యులు, రోగులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో డాక్టర్ ఇందుశ్రీ సత్తి, డాక్టర్ శ్రీముఖి అనుమోలు, డాక్టర్ రాజా అశోక్ కోగంటి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న అంకుర ఆసుపత్రి వైద్యులు

## ఓటమి భయంతోనే జనసేనపై దుష్ప్రచారం : పోతిన

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** ఓటమి భయంతోనే వైసిపి నాయకులు పవన్ కళ్యాణ్ వారాహి సభలపై దుష్ప్రచారం చేస్తున్నారని జనసేన పార్టీ విజయవాడ నగర అధ్యక్షులు పోతిన మహేష్ అన్నారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ మనసున్న వ్యక్తి కనుకే పవన్ కళ్యాణ్ కౌలు రైతుల కుటుంబాలను ఆదుకుంటున్నారని చెప్పారు. రాష్ట్రానికి పట్టిన గ్రహణం సీఎం జగన్, వైసిపి అని మండిపడ్డారు. ఏపీ ప్రజలు సీఎం జగన్‌ను ఎందుకు నమ్మాలని ప్రశ్నించారు. రాబోయే ఎన్నికల్లో జోగి రమేష్ ఓటమి తథ్యమన్నారు.





నివాళులర్పిస్తున్న శ్రీరామ్ తాతయ్య

## రోడ్డు ప్రమాదంలో హోంగార్డు దుర్మరణం

**ప్రజాశక్తి-వత్సవాయి:** పెనుగంచిప్రోలు మండలం తోటచర్ల వద్ద జాతీయ రహదారి మీద జరిగిన రోడ్డు ప్రమాదంలో హోంగార్డు మృతిచెందాడు. మక్కపేట గ్రామానికి చెందిన హోంగార్డు గుడేటి కిషోర్ నందిగామ పట్టణ పోలీస్‌స్టేషన్ లో విధులు ముగించుకొని వత్సవాయి మండలం మక్కపేట తిఇరగి వెళుతుండగా మార్గమధ్యలో తోటచర్ల వద్ద వెనక నుంచి కారు ఢీకొంది. ఈ ప్రమాదంలో కిషోర్ అక్కడికక్కడే మృతిచెందాడు. కిషోర్ భౌతికకాయాన్ని టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరామ్ రాజగోపాల్, శ్రీరాం సాయి ప్రసాద్, శ్రీరాం చిన్నబాబు సందర్శించి నివాళు లర్పించారు.

## రూ.1.50 లక్షలతో షెడ్డు నిర్మాణం

### మీనాక్షి కన్‌స్ట్రక్షన్ అధినేత పెద్ది రమేష్

**ప్రజాశక్తి-వన్‌టౌన్:** షేక్ రాజా సాహెబ్ (మినీ జనరల్) ఆసుపత్రిలో రోగులు తమకు వైద్యులు రాసిన ఔషధాలు తీసుకోవడానికి ఎండలో, వానలో నిలబడాల్సి వస్తుంది. దీనిపై స్పందించిన ప్రముఖ కాంట్రాక్టర్, మీనాక్షి కన్‌స్ట్రక్షన్ అధినేత పెద్ది రమేష్ షెడ్డు నిర్మించి ఇబ్బందులు తొలగించటానికి ముందుకు వచ్చారు. అయితే ఆసుపత్రిలో ఆధునిక సాంకేతిక పరికరాలు ఏర్పాటు చేయడం అన్ని రకాలుగా వైద్యులను నియమించడం, సిజేరియన్ ఆపరేషన్ చేసే ఏర్పాటు చేయడం వల్ల అక్కడ వైద్యం కోసం వచ్చే వారి సంఖ్య రానురాను పెరుగుతున్న నేపథ్యంలో మెరుగైన మౌలిక సదుపాయాల కల్పన ఆవశ్యకత ఎంతైనా ఉంది. దీనిలో భాగంగా ముందుగా రేకుల షెడ్డు నిర్మించడానికి రమేష్ స్వచ్ఛందంగా ముందుకు వచ్చారు. సుమారు రూ.1.50 లక్షలతో ఈ నెలాఖరుకల్లా షెడ్డు నిర్మాణం పూర్తి చేస్తానని ఆయన తెలిపారు.



రమేష్



మందులు తీసుకునేందుకు ఎండలో నిలబడిన రోగులు

## 'తాజ్‌మహల్' పోస్టర్‌కు గిన్నిస్ సర్టిఫికెట్




**ప్రజాశక్తి-విజయవాడ అర్బన్:** విజయవాడ నడిబొడ్డున ఏర్పాటు చేసిన తాజ్ మహల్ టీ బహిరంగ ప్రచారం, పోస్టర్‌కు గిన్నిస్ వరల్డ్ రికార్డు సర్టిఫికెట్‌ను అందుకున్నట్లు హిందుస్తాన్ యూనిలీవర్ బెవరేజెస్ అండ్ ఫుడ్స్‌హెడ్ శివ కృష్ణమూర్తి తెలిపారు. నగరంలోని ఓ హెూటల్‌లో గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలియచేశారు. నగరంలోని రైల్వేస్టేషన్ ఎదురుగా ఉన్న బిల్‌బోర్డు, లో తాము నిర్వహించిన ప్రచార పోస్టర్‌కు అద్భుతమైన స్పందన రావడంతో పాటు, తమకు గిన్నిస్ సర్టిఫికెట్ కూడా లభించడం ఆనందంగా ఉందన్నారు. తాజ్ మహల్ టీకి విజయవాడ అతి పెద్ద మార్కెట్లలో ఒకటిగా ఉందన్నారు. రానున్న కాలంలో మరింత స్థాయిలో ప్రచారం తీసుకువచ్చేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. తమ సంస్థ వినియోగదారులకు తెలియచేసేందుకు వివిధ ప్రచార పోస్టర్ల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని పేర్కొన్నారు.

## ఆటోమోటివ్ సర్వీస్ కేంద్రం ప్రారంభం

**ప్రజాశక్తి-విజయవాడ అర్బన్**

ఆటోమోటివ్ మాన్యుఫ్యాక్చరర్స్ ప్రయివేట్ లిమిటెడ్ (ఏఎంపీఎల్) అత్యాధునిక సర్వీసు సెంటర్‌ను విజయవాడలో ప్రారంభించినట్లు సంస్థ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ రాజీవ్ సంఘ్వి తెలిపారు. నగరంలోని సర్వీసు కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే రెండు రాష్ట్రాలలో 105 సర్వీస్ టచ్ పాయింట్లను ప్రారంభించినట్లు తెలిపారు. అశోక్ లేలాండ్‌కు చెందిన అతిపెద్ద డీలర్లలో ఆటోమోటివ్ ఒకటని తెలిపరు. పెరుగుతున్న వాహనాలకు అనుగుణంగా సేవలను అందించేందుకు ఈ సెంటర్ ఉపయోగపడుతుందని తెలిపారు. 24 గంటలు బ్రేక్ డైన్ అసిస్టెన్స్, యాడ్ బ్లూ లభ్యతను అందిస్తుందన్నారు. అతి పెద్ద వాణిజ్య వాహాలకు కూడా సేవలను అందించనుందని తెలిపారు. కంపెనీ ఉత్పత్తులతో పాటు కస్టమర్ల అవసరాలకు అనుగుణంగా సేవలను అందించే విధంగా తీర్చిదిద్దినట్లు తెలిపారు.

## స్కోడా కార్లకు ప్రత్యేక ఫీచర్లు

**ప్రజాశక్తి-విజయవాడ అర్బన్:** రానున్న పండుగల సందర్భంగా స్కోడా మోటార్స్ ఇండియా ప్రత్యేక ఆఫర్లు, ఫీచర్లను అందిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ పీటర్ పాల్ తెలిపారు. నగరంలోని స్కోడా షోరూమ్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. పండుగల సందర్భంగా స్కోడా మోటార్స్ సరికొత్తగా స్లావియా మ్యాట్‌ను మార్కెట్లోకి తీసకువచ్చినట్లు పేర్కొన్నారు. సురక్షితమైన ఫ్యామిలీ కార్లను అందించడంలో స్కోడా ముందుంటుందని తెలిపారు. ఎప్పటికప్పుడు వినియోగదారుల అభిరుచికి అనుగుణంగా నూతన కార్లను అందిస్తుందని, ఇందులో భాగంగానే పండుగల సందర్భంగా వినియోగదారుల కోరిక మేరుకు ప్రత్యేక ఫీచర్లతో ఫ్యామిలీ కార్లను అందుబాటులోకి తీసుకువచ్చినట్లు తెలిపారు.

## 8న కృష్ణాజిల్లా ఆర్చరీ క్రీడాకారుల ఎంపిక

**ప్రజాశక్తి-ఎడ్యుకేషన్:** కృష్ణాజిల్లా ఆర్చరీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 8వ తేదీన మహానాడురోడ్డులోని విఎంసి ఓల్గా ఆర్చరీ ఫీల్డ్ నందు కృష్ణాజిల్లా జూనియర్ అండ్ సీనియర్ ఆర్చరీ క్రీడాకారుల ఎంపిక జరుగుతుందని కృష్ణాజిల్లా ఆర్చరీ అసోసియేషన్ ప్రదాన కార్యదర్శి చెరుకూరి కృష్ణ కుమారి ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికలకు సంబంధించి పోటీలు 8వ తేదీ ఉదయం 8 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు జరుగుతుందని తెలిపారు. జూనియర్స్‌తో పాటు, సీనియర్ మెడ్ అండ్ ఉమెన్ విభాగాలలో రికర్వు, కాంపౌండ్, ఇండియన్ రౌండ్ ఆర్చరీ క్రీడాకారుల ఎంపిక జరుగుతుందని తెలిపారు. ఈఎంపికలలో పాల్గొనేవారు అక్టోబరు 8వ తేదీ ఉదయం 7 గంటల క ల్లా విజయవాడ మహానాడురోడ్డులోని ఓల్గా ఆర్చరీ ఫీల్డ్ నందు హాజరుకావాలన్నారు. ఎంపికైన కృష్ణా జిల్లా జట్లు ఈనెల 21, నుండి 24వ తేదీ వరనకు కడపలో జరిగే ఆంధ్రప్రదేశ్ జూనియర్ అండ్ సీనియర్ అంతర్ జిల్లాల ఆర్చరీ పోటీలలో పాల్గొంటారని తెలిపారు.

## బాల్య వివాహాల్లేని ప్రాంతంగా మార్చాలి

**ప్రజాశక్తి-ఎడ్యుకేషన్:** బాల్య వివాహ రహిత రాష్ట్రంగా మార్చేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని అందుకు తగిన విధంగా సలహాలు ఇవ్వాలని పలువురు వక్తలు అన్నారు. బచ్‌పన్ ఆందోళన్, ఎపి స్టేట్ లీగల్ సర్వీసెస్ అథారిటీ, కమిషనర్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ సంయుక్తంగా నగరంలోని స్వర్ణా ప్యాలెస్ హోటల్‌లో సదస్సు గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ చైర్ పర్సన్ డాక్టర్ కేసలి అప్పారావు మాట్లాడుతూ బాల వివాహాలపై పలు అంశాలపై కూలంకుషంగా చర్చించి బాల్య వివాహ రహిత రాష్ట్రంగా మార్చడానికి కావాల్సిన సలహాలను అందచేయాలన్నారు. అలాగే దీనికి సంబంధించి ప్రత్యేక రోడ్‌మ్యాప్‌ను కూడా రూపొందించినట్లు తెలిపారు. 2025 నాటికి ఆంధ్రప్రదేశ్‌ను బాల్య వివాహాలు లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా అభివృద్ధి సంస్థ కమిషనర్ ఎం.జానకి తదితరులు పాల్గొన్నారు.




## గోద్రెజ్ ఆయిల్ ఫామ్ విస్తరణకు ప్రణాళికలు

**ప్రజాశక్తి-విజయవాడ అర్బన్**

గోద్రెజ్ ఆగ్రోవెట్ లిమిటెడ్ ఆయిల్ ఫామ్ వ్యాపార విస్తరణకు ప్రణాళికలను రూపొందించినట్లు కంపెనీ కార్పొరేట్ వ్యవహారాల ఇన్‌ఛార్జి రాకేష్ స్వామి తెలిపారు. విజయవాడలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అత్యాధునిక క్రూడ్ పామాయిల్ మిల్లుతో పాటు రిఫైనరీని కూడా ఏర్పాటుచేస్తున్నామని తెలిపారు. కంపెనీ విత్తనోత్పత్తి పరిశోధన యూనిట్‌తో పాటు సంవత్సరానికి ఏడు లక్షల మొక్కల సామర్థ్యంతో నర్సరీని కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈవిధంగా సంస్థ విస్తరణకు పెద్ద ఎత్తున ప్రణాళికలను రూపొందించామని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాలలో తమ సంస్థ కార్యకలాపాలను నిర్వహించనున్నట్లు తెలిపారు.